# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

**A Literary Magazine from The Telugu Fine Arts Society**

తెలుగు కళా సమితి వారి సారస్వత పత్రిక

http://www. tfasnj.org http://www.TeluguJyothi.com September - October 2014






సంపూర్ణ రామాయణం - బాపు రమణీయం

“రమణించిన” బాపు కి తెలుగు కళాసమితి స్మృత్యంజలి

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

## PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM
LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH
AGE GROUPS : 8 YEARS & ABOVE

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

*54 Erie Ave, Rockaway, NJ 07866*

# తెలుగు జ్యోతి

సంపుటి: 31 సంచిక: 5

సెప్టెంబర్ – అక్టోబర్ 2014



**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Srini Gandi***
*208 Margaret Ct, South Plainfield, NJ 07080*
*(732) 221-8017*
*president@tfas.net*

**Vice-President**
***Guru Alampalli***
*23 Harold Ave*
*Edison, NJ08820*
*(732) 277-8870*
*vicepresident@tfas.net*

**Secretary**
***Uma Makam***
*13 Alexis Lane,*
*Edison, NJ 08820*
*(732) 983-1936*
*secretary@tfas.net*

**Treasurer**
***Vasant Naidu Tanna***
*287 Pinelli Drive*
*Piscataway, NJ 08854*
*(732) 319-8155*
*treasurer@tfas.net*

**Annual Events**
***Sreedevi Jagarlamudi***
*(732) 470-7055*
*events@tfas.net*

**Youth Services**
***Bindu Madiraju***
*(732) 609-1836*
*youth@tfas.net*

**Membership Services**
***Vamsi Koppuravuri***
*1 Newburgh Drive,*
*Edison, NJ - 08820*
*(732) 429-4421*
*membership@tfas.net*

**IT Services**
***Madhu Rachakulla***
*(913) 220-9172*
*info@tfas.net*

**Community Affairs**
***Madhu Anna***
*(201)674-5477*
*community@tfas.net*

**Advisors**
***Dr. Ramakrishna Seethala***
***Dr.Suneetha Kanumuri***
**Mr. Rohinikumar Vemula**

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Diwakar Peri**, *Phone (732) 329-3464*
*Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or diwakar.peri@gmail.com*

**Associate Editors: Anantha Sudhaker Uppala** *Production Support*; **Radha Kasinadhuni** *- Essays & Community News;* **Syamaladevi Dasika** *- Stories;* **Dr. Vaidehi Sasidhar** *– Poems.*
**Madhu Anna** *and* **Guru Alampalli** *representing TFAS Board of Trustees.*


## మా మాట

"కాలోహి దురతిక్రమః"–కాలంలోంచి వచ్చినవన్నీ, ఒక్క ఈశ్వరుడు తప్ప అన్నీ చివరికి కాలంలో కలసిపోక తప్పదు. బాపు-రమణ ల్లో రమణ నిన్న గాక మొన్న వెళ్ళిపోయారు. ఇంతలోనే బాపు గారిని రమణ గారు పిలిచారన్న వార్త. నిజం కాదేమోనన్న ఆశ. రమణ లేని బాపుని ఊహించలేని అశక్తత. బాపు గారికి పద్మ అవార్డు ఇచ్చారని – పద్మభూషణ్ ఎందుకు ఇవ్వలేదనీ .. ఈ తర్కాలు ఒక కొలిక్కి రాకముందే, బాపూగారు కుంచె పక్కన పెట్టి రమణగారి దగ్గరకెళ్ళి పోయారు. అంతకు ముందే తెలుగు భాషా శాస్త్రవేత్త చే.రా. మేష్టారు ( శ్రీ చేకూరి రామారావు) స్వర్గస్తులయ్యారు. చూస్తూండగానే తెలుగువాళ్ళు గర్వించే ఒకతరం వెళ్ళిపోతోంది. తెలుగు భాషకే తలమనికమయిన ఆ తరానికి – తెలుగూ ఓ భాషేనా అనే నవతరానికి మధ్య మనం దిక్కులు చూస్తూ మిగిలిపోయాం. ఈ "ప్రతిభావంతులకి" తెలుగు కళాసమితి తలవంచి భాష్పంజలి ఘటిస్తోంది. మన దేశానికి సంబంధించినంత వరకూ కొత్తప్రభుత్వం కొలువు దీరింది. గత రెండు సంవత్సరాల్లో డా.గవరసాన సత్యనారాయణగారు మనపత్రిక లో చర్చించిన పెక్కువిషయాలు: స్త్రీవిద్య, పాఠశాలల్లో బాలికలకి మరుగుదొడ్లు, శుభ్రమయిన పరిసరాలు, స్మార్ట్ సిటీలు ("పుర") ఈ ప్రభుత్వ ప్రాధమ్యాల్లో వుండడం నిజంగా సంతోషించ దగ్గ పరిణామం.ఈ పధకాలకు ప్రభుత్వనిధులపైనే ఆధారపడకుండా, కార్పోరేట్ లాభాల్లో రెండు శాతంతో ఏర్పడే నిధితో, ఎం.పి.లు-ఎం.ఎల్.ఎ ల "ఎం.పి.లాడ్స్" నిధులతోనూ కూడా అనుసంధానంచేయడం స్వాగతించదగ్గ విషయం. అలాగే పల్లెటూళ్ళని బాగు చేసే పనిలో ప్రజా ప్రతినిధుల్ని, వాళ్ళకిచ్చే నిధుల్ని భాగస్వాముల్ని చేయడం ముదావహం. ఆసక్తి వున్న విదేశాంధ్రులు తమ ఊళ్ళని బాగుచేసుకోవడానికి ఇదో అవకాశం. ఎన్నారైలని దేశప్రగతి లో భాగస్వాముల్ని చేస్తే ఈ ప్రభుత్వం గణనీయమయిన ప్రగతి సాధించడానికి అవకాశం వుంది . ఈ సంచికలో పార్వతి తపస్సుని వర్ణిస్తూ నన్నెచోడుడి పద్యానికి కాశీనాధుని రాధగారి వ్యాఖ్య; శ్రీశ్రీ - వింజమూరి శివరామారావు గారి తెలుగుగీతాల పై వడ్డేపల్లి కృష్ణగారి రచన, చే.రా .మాష్టారి గురించి వైదేహి గారి వ్యాసం, ఏ బజార్లోనో కనిపించి "మళ్ళీ కలవాలండీ !" అంటూ పారిపోయే పరిచయస్థులపై భారతిగారి చురకలు, హౌస్-వైఫ్ ల గోడుపై శ్యామలగారి సరదారచన వున్నాయి. కళాపూర్ణోదయుడు బాపు అంటూ బాపు-రమణల బాల్య స్నేహితుడు శ్రీ బి.వి.ఎస్. రామారావు రచన , దాశరధి గారి గాలిబ్ గీతాలకి బాపు గారి గీతలు మాత్రం "కాపీయే-రైటు అన్న రమణగారి స్పూర్తితో అంతర్జాలం నుంచి ఎత్తేసినవి. బాపు కార్టూన్లు సరేసరి అవి తెలుగు వాళ్ళ ఆస్తి. అయితే బాపు –రమణ మహాభినిష్క్రమణం దరిమిలా ఇకపై ఈ ఆటలు సాగకపోవచ్చు ... శలవు.


భవదీయుడు దివాకర్ పేరి

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| అద్వైతం – "పూర్ణ"మయింది దివాకర్ పేరి | 6 |
| లలితగీత వికాసం డా. వడ్డేపల్లి కృష్ణ | 7 |
| నాకు నచ్చిన పద్యం శ్రీమతి కాశీనాధుని రాధ | 11 |
| కళా పూర్ణోదయుడు బాపు శ్రీ బి.వి.ఎస్. రామారావు | 13 |
| చేరా మాస్టారు డాక్టర్ వైదేహి శశిధర్ | 19 |
| మళ్లీ కలుద్దాం! భావరాజు భారతి | 25 |
| హౌస్ వైఫ్ శ్రీమతి శ్యామలాదేవి దశిక | 30 |
| సాయి బ్రహ్మానందం కథలు డాక్టర్ కళ్యాణ్ కుమార్ | 34 |
| దాశరధి గాలిబ్ గీతాలు - బాపు బొమ్మలు | 38 |


కవర్ పేజీ: **"శ్రీరామ పట్టాభిషేకం" ఆర్టిస్ట్ : బాపు**


*The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.*



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD


# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



Dear Friends and TFAS Family Members,




Happy Deepawali to all of you! అందరికి దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు! At the time of writing this, TFAS executive committee is busy organizing various Deepawali competitions in Music, Dance, Spelling bee, Quiz and various sports competitions including Volleyball, Tennis, Cricket and many more! Many of these competitions are introduced for the first time. Our Deepawali program is set for October 18th 2014 with fun filled local talent and Indian artists including Ali, Karunya, etc. This is last event of the year-2014. Hope to see you all! In addition to Deepawali activities and planning, I am proud to announce that there have been few developments at TFAS during the last couple of months. For the first time in TFAS history, we have started conducting Telugu classes for our children in New Jersey. This will be a four year Telugu course that is being conducted in association with Paatasala (పాఠశాల), a non-profit organization to promote Telugu Literacy in USA.

For more details of this program, please visit, www.tfas.net or www.paatasala.net Also, TFAS executive committee has been working very hard to implement some of the membership services that include new TFAS Membership cards and member login at our TFAS website, www.tfas.net. Through our secure member login feature, members will be able to update their profile. This will allow us to send our bi-monthly Telugu Jyothi magazine to correct address and keep members informed of our events and activities. We will start issuing membership cards to all of our members starting this Deepawali program on October 18th, 2014. Membership cards come with many benefits including discounts at various service providers in and around New Jersey.

I am also happy to say that we are working on creating a TFAS events calendar with all TFAS programs of 2015. We will keep you posted with more details through our website and emails.

I thank our board of trustees for their support and team work in conducting various activities and events that we have been doing for our beloved organization, TFAS. On behalf of all trustees, I want to thank you for providing support and help in growing TFAS to be an important and helpful organization to the community in New Jersey.

Sincerely,
Srini Gandi – President TFAS,
Email: president@tfas.net Web: www.tfas.net

# అద్వైతం – “పూర్ణ”మయింది

దివాకర్ పేరి

డేటన్, న్యూజెర్సీ

“ఓం పూర్ణమాదాయ పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే”. రెండు పూర్ణాలు కలిసినా ఒకే పూర్ణంట. హాచ్చెర్యం !! ఇక్కడ కూడా వాళ్ళిద్దరు. వాళ్ళిద్దరే !! ఇద్దరూ ఉద్దండులే. కానీ వాళ్ళని అందరూ ఒక్కడే అనుకుంటారు. అందరూ ఏమిటి – వాళ్ళని వాళ్ళే “అరటిక్కట్టు గాళ్ళం” అని చెప్పుకుంటారు. ఎందుకంటే సన్మానం చేసినప్పుడు ఇతరులకి ఒ లక్ష పర్సు ఇచ్చినవాళ్ళు కూడా వీళ్ళిద్దరికీ చెరో ఏభయ్ వేలు ఇచ్చేవారుట. ఆ ఒక్కడే “బాపు—రమణ”గా ప్రసిద్ధికెక్కిన బాపు-రమణలు. రమణ తూర్పు అయితే—బాపు పడమర. అంటే గోదావరికీ చెరో వైపూ అన్నమాట. బాపుగారి నాన్నగారు మద్రాసులో వుండేవారు అందుకు బాపు గారు చెన్నై వాసి. రమణ గారి నాన్నగారు రాజమహేంద్రవరంలో ఉండకుండా “స్వర్గానికి” ఉడాయించారు. అందువల్ల రమణ గారు చెన్నై ప్రవాసి. బాపుగారు తండ్రి చాటు పిల్లాడు. రమణ గారైతే సర్వ “తంత్ర” స్వతంత్రుడు. బాపుగారు సిగరెట్లు కొంటే - రమణ గారు కాల్చేవాడు. తండ్రికిచ్చిన మాటకి బాపుగారు “లా” చది వేరు. అయితే ప్రాక్టీసు చెయ్యలేదు- మాటివ్వలేదు కాబట్టి. రమణ గారైతే అదీలేదు. మెట్రికులేషన్ డింకీ కొట్టి – ఆంధ్ర పత్రికలో చేరారు. ఇద్దరూ చెరో దారీ అయితేనేం గమ్యం ఒకటే. రమణ గారి అమ్మాయి భోగట్టా ప్రకారం బాపుగారు పదహారు ఘంటలూ పనే– రమణ గారు పదహారు గంటలూ నిద్రే. అయితేనేం రమణ గారు వ్రాసేవారు—బాపుగారు గీసేవారు. ఒకటేమిటి బుడుగు, సీగా నపెసూనాంబ, గోపాలం, వాళ్ళావిడ, పక్కింటి పిన్నిగారు, లావు పాటి పిన్నిగారి మొగుడు (లావుపాటి-పిన్నిగారు లెండి! మొగు డు కాదు), ప్రైవేటు చెప్పే బామ్మ, గుంజీళ్ళు తీసే మేష్టారు, అప్పుల అప్పారావు ఒక్కటేమిటి ... లోకం సమస్తం నవ్వులే నవ్వులు. ఈ లోగా బాపు గారు ఉద్యోగాలు—సంగీతాలు. రమణ గారు రచనలు-సినిమాలు (ఇది వాళ్ళ ఫ్రెండు బి.వి.ఎస్ రామా రావు వేరే పేజీల్లో చెప్పేడు లెండి) మొత్తానికి ఈ పాయింటు మీద బాపు-రమణ లు స్థిరపడ్డారు. జ్యోతి పత్రిక రాఘవయ్య గారికి ఇచ్చేసి- చెన్నైలో సినిమాల వంట ప్రారంభించారు. సంపూర్ణ రామాయణం, దాని కాఫీ కొట్టి ముత్యాలముగ్గు, ఇలాంటి ఫార్ము లాలతో అన్ని పాకాలూ వండి వడ్డించేరు. కొన్ని అద్భుతః – కొన్ని బుద్బుదః ( పేలి పోయాయ్ లెండి) అయితేనేం ఏ పనిచేసినా మనసుపెట్టి చేసారు. అంతెందుకు—“నా మీదేనర్రోయ్” అంటూ వాళ్ళ సినిమాల మీద కార్టూన్ సెటైర్లు వాళ్ళే వేసుకున్నారు. పిల్లలకి వీడియో చదువులు చెప్పేరు. ఈ టీవీ లో భాగవతమ న్నారు. ఒకటేమిటి మహాప్రభో! గీతలు-(సం)గీతాలు-రాతలు కలిస్తే ఎలావుంటుందో ఓ-ఐడియా ఇచ్చేసారు. ఓరోజు పొద్దు న్నే”రమణ” గారు జండా ఎత్తేసారు. బాపుగారు గోడ సపోర్ట్ లేని పోర్ట్-రైట్ అయ్యానని వాపోతూనే ఒంటరిగా “శ్రీ రామరాజ్యం” పూర్తి చేసేసారు. “రమణ” లేకుండా తను ఒక్కడూ ఎందుకనుక్కున్నా రేమో—“బాపూ” గారూ స్వర్గానికి చెక్కేశారు. ఇంతకీ వీళ్ళు కలిసి కంబైన్డుగా ప్రతిభావంతులా? ఇద్దరూ—ఒక్కో ప్రతిభావంతులా? బాపూగీత—రమణ రాతకి వన్నె తెచ్చింది. రమణ ఇచ్చిన వెన్ను దన్ను బాపూలో కళాకారుణ్ణి అంతెత్తున నిలబెట్టింది. లండన్ ఫిలిం ఫెస్టివల్ కి వెడుతూ రమణ కాళ్ళకి దండం పెట్టిన బాపు— బాపు పుట్టిన కాలంలో మనం పుట్టడం మన అదృష్టవన్న రమణ. ఇద్దరూ ఇద్దరే. వాళ్ళు వాళ్ళే! వాళ్ళు ఇప్పుడు మన మధ్య లేరు. అయితేనేం రమణ రచనలున్నాయి. బాపూ బొమ్మలున్నాయి. రామాయణం వుంది. శ్రీరాముడి బొమ్మలున్నాయి. వాళ్ళు తీసిన సినీకళాఖండాలున్నాయి. భళ్ళుమని చీదేసిన “బుల్లెట్లు”న్నాయ్! తుర్రుమన్న బంగారు చిలకలున్నాయి. తెలుగు నవలలున్నాయి. ఆ నవలల మీద బాపు బొమ్మలున్నాయ్ ... కళ్ళంట నీళ్ళో స్తున్నాయి. ఆ ఏడుపు దాచుకోడానికి ఈ కబుర్లన్నీ. “బాపు— రమణ” ఇంక లేరు. ఇక రారు. వాళ్ళు మనకి వదిలి వెళ్ళిన కళా సంపదలే మిగిలాయ్. “బాపు-రమణ” ఒక అందమయిన ద్వంద- సమాసం. ద్వైతం – అద్వైతమయి – పూర్ణంలో కలిసిపోయింది. ఇద్దరు విలక్షణమయిన వ్యక్తులు, ఏకోన్ముఖులై మన జాతి కి తరగని “కళా సంపద” చేర్చి పెట్టారు.

వాళ్ళకి మనం ఏమివ్వగలం? కన్నీటితో స్మృత్యంజలి తప్ప.

డా. వడ్డేపల్లి కృష్ణ

**శ్రీ శ్రీ (1910) :** కార్మిక శ్రామికవర్గపుకవిగా, విప్లవమార్గపు రవిగా ఖ్యాతి గాంచిన శ్రీశ్రీ రచించిన 'మహాప్రస్థానం' ఫ్రీ-వెర్స్ గా ముద్ర పడినా అధిక భాగం మాత్రాబద్ధమైనదే ! కాబట్టి మహాప్రస్థానంలోని అనేక కవితలు గేయాలుగా నిలుస్తాయి. గీతాలుగా తాళ–లయ సమన్వితాలుగా పలుకుతాయి. 'మహాప్రస్థానం' అనే మొదటి గేయంలో (*పుట: 17*)

*మరో ప్రపంచం, మరో ప్రపంచం* 4 + 4 + 4 + 4 మాత్రలు
*మరో ప్రపంచం పిలిచింది* 4 + 4 + 4 + 1 మాత్రలు
*పదండి ముందుకు పదండి త్రోసుకు* 4 + 4 + 4 + 4 మాత్రలు
*పదండి పోదాం పైపైకి !* 4 + 4 + 4 + 1 మాత్రలు

అని తోటి మానవులను ఉన్న ప్రపంచంలో నుంచి మరో ఊహా ప్రపంచానికి కొత్తదారిలో తీసుకెళ్తారు. సరికొత్త విలోమగతిలో మార్గాన్ని చూపిస్తారు. ఆమార్గంలో ఎదురయ్యే–నదీనదాలూ, అడవులు – కొండలు ఎడారులా మనకడ్డంకి? – అని ప్రశ్నిస్తారు.

*ఎముకలు కుళ్ళిన, వయసు మళ్ళిన*
*సోమరులారా! చావండి!*
*నెత్తురు మండే, శక్తులు నిండే*
*సైనికులారా ! రారండి!*

అని శక్తులుడిగిన వారిని, సోమరులను చావమంటూ ఉడుకు నెత్తురు ఉరకలెత్తే సైనికులను రమ్మంటూ స్వాగతం పలుకుతారు.

*త్రాచుల వలెనూ,రేచుల వలెనూ*
*ధనంజయునిలా సాగండి*
*కనబడలేదా మరో ప్రపంచపు*
*ఎర్ర బావుటా నిగనిగలు*

అని తాచుల్లా, రేచుల్లా, ధనంజయుల్లా సాగి ఎర్రజెండా ఎగిరే మరో ప్రపంచాన్ని చేరుకొమ్మంటారు. కమ్యూనిస్టు గీతంలా అగుపించే ఈ గేయం చతురస్రంలో సాగింది. శ్రీ శ్రీ రాసిన గేయాలలో చెప్పుకో తగినవి, పాటకు ఒదిగేవి చాలా ఉన్నాయి. మచ్చుకు 'మహాప్రస్థానం' లోని మరికొన్ని శీర్షికలను పరిశీలిస్తే, భిన్న గతి – లయలలో, ఆ గేయాల ఒరవడి ఎలా సాగిందో తెలుస్తుంది. శ్రీ శ్రీ గేయాల్లో కొన్ని ఒకే బాణీలో ఒకే భావంతో సాగితే, మరికొన్ని అడుగడుగున భిన్న భావాభివ్యక్తి తో, భిన్నలయలతో నర్తిస్తాయి. ఈ భిన్న భావ, భిన్న లయ, గతి 'జయభేరి 'లో కనిపిస్తుంది. (పుట: 21) 'జయభేరి 'లో మొట్టమొదటి 3 చరణాలు, చిట్టచివరి మూడు చరణాలు ఒకే గతి ఒకే లయలో మిశ్రమంగా నడుస్తాయి.

*నేను సైతం* 3 + 4 = 7
*ప్రపంచాగ్ని కి* 3 + 4 = 7
*సమిధ నొక్కటి ఆహుతిచ్చాను* 3 + 4 +3+5 = 15
*నేను సైతం* 3 + 4 = 7
*విశ్వ సృష్టికి* 3 + 4 = 7
*అశ్రువొక్కటి ధార పోశాను* 3 + 4 +3+5 = 15
*నేను సైతం భువన భవనపు*
*బావుటానై పైకి లేస్తాను*

అంటూ సరికొత్త భావోద్వేగంతో ఈ గీతాన్ని రచించి, బావుటాగా పైకి లేచి తన సాహిత్య జయభేరిని మోగించారు. 'పేదలు' (పుట:67) అనే గేయం స్విన్ బర్న్ గీతానికి అనువాదమే అయినా అందంగా అచ్చమైనగీతంగా తోస్తుంది. అంతేలే పేదల గుండెలు

*అశ్రువులే నిండిన కుండలు*
*శ్మ శానమున శశికాంతులలో*
*చలిబారిన వెలిరాబందులు*
*...*
*అంతేలే పేదల బ్రతుకులు*
*తిరిపెమునకు పిడికెడు మెతుకులు*

పేదల గుండెలు కన్నీటి కుండలని, వారి బ్రతుకులు బిచ్చమెత్తుకునే పిడికెడు మెతుకులని శ్రీశ్రీ దయనీయంగా , ఆర్ద్రంగా అభివర్ణించారు. ఈ ప్రేరణతో ఇదే ఆర్ద్రతతో డాక్టర్ సి. నారాయణ రెడ్డి గారు 'పుణ్యవతి' సినిమాలో ఒకపాట రాశారు, 'ఇంతేలే నిరుపేదల బ్రతుకులు....' అని. శ్రీశ్రీ, స్విన్ బర్న్ మార్గంలోనే రాసిన మరో మంచి గీతం 'అద్వైతం' (పుట: 70)

*ఆనందం అర్ణవమైతే* 6 + 8
*అనురాగం అంబరమైతే* 6 + 8
*అనురాగాపుటంచులు చూస్తాం* 6 + 8

***Roopa Nampally - Coldwell Banker Broker Sales Associate***

**50 Princeton Hightstown Road**
**Princeton Junction 732-397-9185 (Cell)**
**Website: www.roopanampally.net**
**E-Mail: nroopa@comcast.net**

**Member of (Radha Cheerath Team).**



Buying or selling a home is one of the most important decisions you make in your life. Equally important is the right Real Estate Agent for that job.

You need a Real estate agent, like me, who has gone through formal training on an on-going basis and who will guide you through the many steps and decisions you make in the process of buying or selling a home.

Commitment to my job, superior negotiating skills, knowledge, easy accessibility, honesty, and hard work are very important to this job and those are my foremost qualities.

I will do my best to make your real estate experience as easy and as stress-free as possible.

# *Internal Medicine Group*

**Board Certified**
Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

*ఆనందపు లోతులు తీస్తాం*        6 + 8

అని అనురాగాకాశపు అంచులు చుస్తామంటూ – ఆనంద సముద్రపు లోతులు తీస్తామంటూ అందంగా, ఆశాజనకంగా భావాన్ని అభివ్యక్తీకరించారు. '**దేశచరిత్రలు**' (పుట:73) గేయంలో గత చరిత్రనంతా చిత్రిక పట్టారు. 'నరజాతి చరిత్ర సమస్తం – ఒకరి నొకరు దోచుకోవడమేనని సర్వం స్వార్థ పూరితమేనని వివరించారు. ఇదంతా ఒక సంఘర్షణ ఫలితంగా సంభవించిన మార్పుగా ప్రకటించారు. దాని వెనుక ఉన్న గతి తర్కాన్ని విశ్లేషించారు.

*ఏ దేశచరిత్ర చూసినా*
*ఏమున్నది గర్వ కారణం?*
*నరజాతి చరిత్ర సమస్తం*
*పర పీడన పరాయణత్వం*

అని తరతరాల మానవ జీవనప్రస్థానంలో సాధించిన స్వప్నాలు, విజయాలు అసలే లేవని బల్లగుద్ది చెప్పారు. 'మహాప్రస్థానం' లో మాదిరిగా గత వైభవాన్ని తలపోస్తూ వర్తమానంలో కనుమరుగై పోయిన భారతమాత ఔన్నత్యాన్ని వివరించే పాట 'ఏవి తల్లీ!' అనే శీర్షికతో 'ఖడ్గసృష్టి' అగుపిస్తుందిలా –

*ఏవి తల్లీ? ఏవి తల్లీ ?*
*నిరుడు కురిసిన హిమ సమూహములేవి తల్లీ?*
*చక్రవర్తి అశోకుడెచ్చట?*
*జగద్గురు శంకరుండెచ్చట?*
*కాళిదాస మహా కవీంద్రుని*
*కవన వాహినిలో కరంగిన*
*ఉజ్జయిని నేడెక్కడమ్మా ?*
*ఉంది, చూపించు!*

**వింజమూరి శివరామారావు (1908):** మేనమామ యైన దేవుల పల్లి కృష్ణశాస్త్రి ఒరవడిలో వీరు అనేక లలిత గీతాలను రచించారు.

*వచ్చేనోయి వసంతమూ ...!*
*విచ్చినది మల్లీ లతాంతము ...*

అని విరిసిన మల్లికా లతాంతాలతో, మావి చివుళ్ళతో, మధుపమ్ముల పాటలతో మలయ మారుతాలతో విచ్చేసిన వసంతం కేవలం మన కోసమేనంటూ ఎగిరి గంతేస్తూ ఎలుగెత్తిన వైనం ఈ గీతంలో అగుపించి మనస్సులనలరిస్తుంది. నల్లనయ్యను తలుస్తూ ఓ గోపిక శ్రావ్యంగా స్వరమెత్తిన గీతం, 'నల్లని వాడా!' (పుట: 54)

*నల్లని వాడా! నేను గొల్ల కన్నెనోయ్!*
*పిల్లన గ్రోవూదుము, నాయుల్లము రంజిల్లగా !....*
*ఆకసాన మబ్బులనీ – చీకటులే మూగెననీ*
*నేనెరుంగ నైతినోయి, నీ తలపే వెలుంగాయె!*

కన్నయ్య మురళీ పాటకోసం ఆకాశంలోని మబ్బులను, అర్ధరాత్రి చీకట్లని లెక్కించక, మెరుపును దూతికగా వలపును నెచ్చెలిగా తోడు తెచ్చుకున్నానంటూ అతని వలపు తలపులను వెలుగుగా మలచుకొన్నానంటూ – గోపిక పారవశ్యం తో పాడుకున్న వైనం ఈ గీతంలో స్పష్టమవుతుంది. ఆ పారవశ్యాన్ని ప్రసిద్ధ గాయని ఆర్. బాల సరస్వతి ఆ రోజుల్లోనే తన శ్రావ్యమైన గానం లో సాక్షాత్కరింప చేసింది. రకరకాల పూలపై వాలి నెత్తావులను గ్రోలే తుమ్మెదతో ఒక పూల బాల పాడే గీతం, 'ఓయి తుమ్మెదా' (పుట: 57)

*ఓయి తుమ్మెదా! ఇంత మాయ చేతువా?....*
*నమ్మినాము నిన్నే మరి మమ్ము మోసగింతువా?//ఓ //*
*అరవిచ్చిన తెలి మల్లియనోయ్! నన్ను*
*మురిపించిగ వలపిచ్చితినోయ్!*
*నాదరి కేతెంచి యిట్టెదౌదవ్వుల కేగినావు*

మల్లె,తామర, గులాబి మనసిచ్చి పిలిచినా తుమ్మెద చేరవచ్చినట్లే వచ్చి మరే దెసకో పారిపోయి మోసగించిందంటూ ఎలుగెత్తిన



**AAA CHECKER**
**Airport taxi & Limo Service**
☎ **CALL (732) 486-5161; (732) 689-0161**
**WWW.AAACHECKER.COM**
**aaachecker@gmail.com**

WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

# Yes, WE ARE GROWING

# Yes, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

www.ThevanTheivakumar.com

WE STAND STRONG

JOIN OUR TEAM

NEW YORK LIFE

EOE.M/F/D/V

The Company You Keep®

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

తీరు ఈగీతంలో ఎంతో హృద్యంగా మలిచారు, శివరామారావుగారు. అనేక సార్లు ఆకాశవాణి లో ఈ గీతం లలిత సంగీతం లో ప్రసారమై శ్రోతల్ని అలరిచింది.

*ఏలా నవ్వెద వదియేలా?*
*రాలె మల్లెల మాలా!* //ఏ //
*నాచెలియా! వలపూరు చూపులో*
*దాచితివా నెరితావి తీపులూ* //ఏ //

తన చెలి నవ్వితే మల్లెలు మాలగా దోర్లుతాయంటూ, చూపుల్లో వలపుల నెత్తావులు వీస్తాయంటూ, నడిరేయి సాగే మింటి పాటలో గుడి గంట మోతలో చెలి స్వరాలే విన వచ్చాయంటూ వెలుగులై కనవచ్చాయంటూ మనోహరంగా రచించారు.

*పొంగారి పాడవే బంగారు వీణా!*
*భోగాల కళ్యాణ రాగాలు జాణవై //పొం//*
*పొంచి నాసామి ఆలించు నేమో సుమీ*
*ఎంత హాయిగా గొంతు నెత్తెదవో?... //పొం// (పుట: 57)*

ఇందులో ఒక నెరజాణ భోగాల కళ్యాణ రాగాలు పాడమంటూ వీణ ను సంబోధిస్తుంది. ఒక సామి పొంచి వింటాడేమోనని సన్నగా గొంతెత్తమంటోంది. సామగానం లా ప్రేమ గీతాన్ని పాడి తనను పాల సంద్రంలో తెలించమంటోంది. ఖండగతి లో కమనీయం గా సాగిన గీతమిది. కాని బాపిరాజు గారి 'పాడకే నారాణి పాడకే పాటా,పాట మాధుర్యాల ప్రాణాలు మరిగేనే!' అన్న పాటను గుర్తుకు తెస్తుంది. ఇలా అనేక గీతాల్ని అందంగా రసబంధురంగా రచించిన వింజమూరి శివ రామారావు లలిత గీత విస్తారానికి తన సాయశక్తుల మేలి బాట వేశారు. (తరువాయి వచ్చే సంచికలో)

## నాకు నచ్చిన పద్యం

శ్రీమతి కాశీనాధుని రాధ

**మ.** *పరమస్నేహము హృత్సరోరుహమునం బాత్రంబు గావించి, సు*
*స్థిరతం బుణ్యదశం దపోగ్ని మది నుద్దీపించి, బ్రహ్మాండ క*
*ర్పరఖండంబున, మంత్రకజ్జలమొగిన్ పాలాక్షుఁ గూర్పింప, న*
*గ్గిరి రాజాత్మక పట్టె నా, నమరి, నింగిం బర్వె నీలాభ్రముల్ .*

(కుమారసంభవము. షష్టాశ్వాసము. ప. 96)

నాకు నచ్చిన ఈ పద్యం నన్నెచోడుని కుమారసంభవం ఆరవ ఆశ్వాసంలో ఉంది. మాటవరుసకు అనడం కాదు. నిజంగా నే చరిత్ర పుటల వెనుక మరుగు పడిన ఈ ప్రాచీన కావ్యం, దాని కర్త కవిరాజ శిఖామణి నన్నెచోడుడు, 1909 ప్రాంతంలో శ్రీ మాన వల్లి రామకృష్ణ కవిగారి పుణ్యం వలన వెలుగులోకి రావడం జరిగింది. నిజంగా ఇది తెలుగు వాళ్ళు చేసుకున్న పుణ్యమే. శ్రీకృష్ణదేవరాయల లాగానే ఈ రాజకవి కూడా వర్ణనాప్రియుడు. ఇక పై పద్యంలో విషయం పార్వతి తపోవర్ణన, వర్షఋతువర్ణన. దీనికి సంగతి, సందర్భం ఏమిటో చూద్దాం. కుమారసంభవం మొత్తం పన్నెండు ఆశ్వాసాల కావ్యం. పార్వతి తపస్సు చేయడానికి ముందు జరిగిన కధ ఇది. హిమవత్పర్వతం మీద తపస్సు చేసుకుంటున్న శివుడికి పరిచర్యలు చేయడానికి హిమ వంతుడు తన కుమార్తె గిరిజను నియమించడం జరుగుతుంది. ఇంద్రుని ప్రేరేపణతో శివపార్వతులను కలపడానికి మన్మధుడు ప్రయత్నించి, పట్టెడు బూడిద అవుతాడు. అటుతరువాత శంకరు డు ఆ చోటు వదలివెళ్ళడం, ఉమాదేవి విరహవేదనతో బాధ పడటం జరుగుతుంది. చివరికి ఆమె తపస్సు చేసి శివుని ప్రస న్నుణ్ణి చేసుకోవాలని నిర్ణయించుకుంటుంది. తండ్రి హిమవంతు

**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com
**Wholesale distributors of:**
***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone & Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

డు, తల్లి అయిన మేనక ఇద్దరూ ఎంత నచ్చజెప్పినా వినక, పట్టుపట్టి తండ్రి అనుమతితో తపోవనానికి తరలి వెళుతుంది.

అక్కడ జంగమ మల్లికార్జునుని దర్శించి, అతని వద్ద శైవాగమ దీక్షను స్వీకరించి, గౌరివనంలో నియమబద్ధమైన తపస్సును ప్రారంభిస్తుంది. స్నానార్చనహోమాది నిత్యకర్మల తోను, ఫలపర్ణాదులతో కూడిన ఆహారనియమాలతో మొదలు పెట్టి, చివరకు పండి రాలిన ఆకులను సహితం తినడం వదిలిపెట్టి అపర్ణ అయింది. బొటనవేలిపై నిలబడి, బాహువులను పైకెత్తి, నాలుగ గ్నుల మధ్యన నిలుచుండి సూర్యునికేసి చూస్తూ, ప్రాణాయామాది నియమాలను పాటిస్తూ, ఇంకా ఎన్నెన్నో నిష్ఠలను ఆచరిస్తూ, నిరంతరం పరమేశ్వరుని ధ్యానం చేస్తూ ఘోరతపోదీక్షలో మునిగి పోయింది. ఆమె ఇలా ఘోరమైన తపస్సు చేస్తుండగా ఒకరికోసం ఆగని కాలం గడిచిపోతోంది. ఋతువులు మారుతున్నాయి. వర్ష ఋతువు వచ్చింది. నల్లటిమేఘాలు ఆకాశంలో వ్యాపిస్తున్నాయి. ఆ దృశ్యం పార్వతి ఆ శివుని వశీకరించుకొనడానికి చేస్తున్న ప్రయత్నంలా ఉందని ఈ పద్యంలో వర్ణిస్తున్నాడు కవి.

“అగ్గిరిరాజాత్మక పాలాక్షున్ గూర్పింప, పరమస్నేహము హృత్సరోరుహమునం పాత్రంబు కావించి, సుస్థిరతన్ పుణ్యదశం తపోగ్ని మదిన్ ఉద్దీపించి, బ్రహ్మాండ కర్పరఖండంబున, మంత్ర కజ్జలము ఒగిన్ పట్టెనాన్, అమరి, నీలాభ్రముల్ నింగిన్ పర్వె.” - అన్నది అన్వయం.

ఆ కొండరాజు కూతురైన పార్వతి పాలాక్షుడిని పొంద డానికి, గొప్ప ప్రేమ అనే నూనెను, హృదయపద్మం అనే పాత్రలో పోసి, నిలకడగా ఉంచిన తన పుణ్యము అనే వత్తిని వేసి, తన తపస్సు అనే అగ్నితో వెలిగించి, బ్రహ్మాండము అనే కుండపెంకు మీద మంత్రపు కాటుకను పట్టుదలతో పట్టుకుంటోందా అన్నట్లుగా ఒప్పి, నల్లటి మేఘాలు ఆకాశంలో వ్యాపించాయి –అన్నది అర్థం.

తపస్సుకు ఫలం కోరిన కోరిక తీరడమే కాదు, దానితో బాటు అపూర్వమైన శక్తి కూడా సొంతం అవుతుంది. సముద్రాన్ని ఒక్క ఆచమనం చేసిన అగస్త్యుడు, సృష్టికి ప్రతిసృష్టి చేసిన విశ్వా మిత్రుడు, తన అరచేతితోనే కనబడ్డ వారినల్లా భస్మం చేసిన భస్మా సురుడు, ఇంద్రుడంతటి వాడికే ఒళ్లంతా కళ్ళు మొలిపించిన గౌతముడు; తపస్సు ద్వారా అపూర్వమైన శక్తి సొంతం చేసుకున్న ఇలాంటి వాళ్ళు కోకొల్లలు. కైలాసాధీశుని తన తపోమహిమతో నిజాధీశ్వరుని చేసుకోవాలని–‘కోరుకుని’ కాదు ‘నిశ్చయిం చుకుని’ తపోవనానికి వచ్చిన పార్వతి ఆవిడ. ఆభిజాత్యం చూస్తే సామాన్య మాయిందా? ధైర్యానికి, స్థైర్యానికి లోటు లేని, దీటు లేని పర్వత రాజు హిమ వంతుడి కూతురు ఆమె. ఇక జంకడానికి, కుంకడా నికి అవకాశం ఎక్కడుంది? అగత్యం ఏముంది? తపోవనంలోఉన్న తలలు పండిన మునులే ఆవిడ తేజస్సుకి ముగ్ధులై మోకరిల్లా రు. ఆవి డ తలుచుకుంటే బ్రహ్మాండమైనా బొంగరం అయి అరచేత కూర్చోగలదు. ఆవిడకి అనుకూలంగా అది కుండపెంకుగా మార డంలో వింత ఏముంది?

పైన చెప్పిన ‘మంత్రపు కాటుక’ అనేది వశీకరణ సాధనాల్లో ఒకటిగా చెబుతారు. దీపపువత్తిని వెలిగించి, దాని పొగ ను కుండపెంకు మీద మసిగా లేదా కాటుకగా మంత్రాన్ని చదువు తూ పడతారు. దాన్ని ఉపయోగించి కోరుకున్న వాళ్ళను వశపరచుకోవచ్చునని ప్రతీతి. ఇది ఎవరో పిచ్చి కోరికతో చేస్తున్న పనికాదు. లోకేశుడైన ఆ పరమ శివుడిని తన భర్తగా పొందాలని పార్వతి చేస్తున్న తపస్సు. ఆదిశంకరుడంత వాడిని వశం చేసుకోవడానికి జరిగే ఈ ప్రయత్నంలో చిన్న చిన్న వస్తువులు ఉపయోగ పడవు. అందుచేత, పార్వతి హృదయం ప్రమిద, ఆవిడ పుణ్యం వత్తి, ఆవిడ ప్రేమ నూనె, తపోగ్ని నిప్పు అయ్యాయి. మరి ఆవస్తున్న పొగను కాటుకగా పట్టడానికి సాధారణమైన కుండపెంకు ఎలాపనికొస్తుంది? అందుకనే అనంతాకాశమే కుండపెంకైంది. ప్రకృతి కూడా పార్వతిలో భాగమే కాబట్టి ఆవిడ తపశ్చర్యకి ప్రతిబింబంగా కనబడుతోంది. ఇదంతా నింగినున్న నల్లమబ్బులను చూసిన కవి హృదయంలో కలిగిన భావన. ఈవిధంగా తపోవర్ణనను ఋతువర్ణనతో మేళవించి చెప్పడం అన్న భావాన్ని మూలకర్త అయిన కాళిదాసు నుంచి అందుకుని, దాన్ని మరింత ప్రతిభావంతంగా అందలం ఎక్కించాడు నన్నెచోడుడు.

ఎన్నెన్నోసందర్భాలలో మహత్తరమైన భావాన్ని చిన్ని భరిణలో దాచినట్టు కందం వంటి చిన్ని ఛందస్సులలో వర్ణించిన నన్నెచోడుడు, ఈ వర్ణనకి మత్తేభవృత్తాన్ని ఎంచుకోవడం ప్రత్యేకతే మరి. ఇక్కడ జరుగబోతున్నది - పశుపతి శరీరంలో సగం కాబోతున్న మహేశ్వరి, మహేశ్వరుని వశీకరణం చేసుకునే ప్రయ

త్యాన్ని వర్ణించడం. అందుకే మత్తేభం వంటి గంభీరమైన వృత్తం, దాని కంటే ఎత్తు ఎదిగి అంబరాన్ని అంటే ఊహ. ఈ పద్యంలోని భావగాంభీర్యం చదివినవారి మనసులో కలకాలం నిలిచిపోయే విధంగా చిత్రించాడు కవిరాజశిఖామణి నన్నెచోడుడు.

## కళా పూర్ణోదయుడు బాపు

శ్రీ బి.వి.ఎస్. రామారావు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి ఈయుగం ఇచ్చిన గొప్పవరం **బాపు**. అతను సంపాదించుకున్న బిరుదులూ, డాక్టరేట్లు, జీవితసాఫల్య పురస్కారాలు, లెజెండరీ అన్న ప్రశంసలు, టిటిడి ఆస్థాన కళాకారుడిగా ఎంపిక, లెక్కలేనన్ని సన్మానాలు ఇవన్నీ డెభ్బైఏళ్ళ సాధనఫలాలు. ఆ సాధన గురించి తెలుసుకోవాలంటే బాపు బాల్యం నుంచి ప్రస్తావించాలి.

బాపు తండ్రిగారు సత్తిరాజు వేణుగోపాల్ గారు క్రమశిక్షణకు ప్రాధాన్యమిచ్చే మనిషి. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో, ఆయన మద్రాసు హైకోర్ట్-లో ఆయన అడ్వకేట్ పని చేస్తున్నప్పుడు, యుద్ధ విమానాలు మద్రాసు సమీపంలో బాంబులు వెయ్యగా, ఆయన భయపడి, రెండు-మూడు ఏళ్ళు కుటుంబాన్ని తన స్వగ్రామమైన నరసాపురానికి తరలించారు. యుద్ధం చల్లారాకా మళ్ళీ మద్రాసులో విద్యాభ్యాసం సాగించారు బాపు. ఆయన మిగతా జీవితమంతా మద్రాసులోనే గడిచింది.

స్కూల్ అయిపోగానే బాపు స్నేహితులమైన నేను, వెంకట్రావ్(ముళ్ళపూడి వెంకట రమణ), మరికొందరు కలిసి, పుస్తకాలు ఇంట్లో పడేసి, మెరీనా బీచ్ కు వెళ్లి ఆడుకునేవాళ్ళం. మేము కెరటాలతో ఆడుతుంటే, బాపు ఒక ఇసుక తిప్ప మధ్య కూర్చుని, స్కెచ్ బుక్ లో ఏవేవో బొమ్మలు గీస్తుండేవాడు. గంటల తరబడి పెన్సిల్ కాగితంమీద నడుస్తూనే ఉండేది. ఇంటికి వెళ్ళేటప్పుడు బలవంతంగా లాక్కుని చూస్తే, బీచ్ కు వచ్చిన అందమైన అమ్మాయిల కళ్ళు, ముక్కులు, లంగా-ఓణీలు, కేరింతలు నవ్వులు, పిల్లలఏడ్పులూ, తల్లులబుజ్జగింపులు, అబ్బాయిల పరుగులు, బఠాణీల వాడి బుట్ట, లుంగీలు, ప్యాంటులు వేసుకున్న పెద్దవాళ్ళు, లావుపాటి వాళ్ళు, సన్నటి నడుములు, ఇవన్నీ వేస్తున్నప్పుడు అతని భంగిమ - ఇవన్నీ గీతల్లో కిక్కిరిసి ఉండేవి. “ఇవన్నీ ఎందుకు గీస్తున్నాడురా బాబు? ఏం చేసుకుంటాడు ?“ అని నవ్వుకునే వాళ్ళం. స్కూల్ లో ఉన్నప్పుడు నోట్ బుక్కులు, టెక్స్ట్ బుక్స్ లో ఖాళీ ఉన్నచోట పాఠం చెబుతున్నమాష్టార్ల బొమ్మలువంటివి వేసేవాడు. ఇంట్లో అతని గది నిండా కాగితాల గుట్టలు, న్యూస్ పేపర్లలో ఖాళీ ఉన్న చోట కూడా గీసేసేవాడు. వాళ్ళ నాన్నగారు చదివి పారేసిన కోర్ట్ సర్క్యులర్ లలో కూడా చివరన ఖాళీ ఉంటే, బొమ్మలు గీసేసేవాడు. న్యూస్ పేపర్లలో ఫోటోలు చూసి, వాటిని గీసేవాడు. బాపు చదువులో వెనుకబడలేదు కనుక, అతను బొమ్మలు గీస్తున్నా తండ్రి అడ్డు చెప్పలేదు. ఆయన స్నేహితుడైన ఎస్.ఎన్.చామకూరు అనే పోర్ట్రేయిట్ పెయింటర్ వద్దకు శని, ఆది వారాల్లో పంపి, బొమ్మలు నేర్చుకోమనేవారు. ఆయన వద్ద శిక్షణ వల్ల బాపుకు లైఫ్ స్కెచింగ్ లో మంచి పట్టు దొరికింది. పెళ్లిళ్లకు, పేరంటాలకు తండ్రితో నర్సాపురం వెళ్ళినప్పుడు, అక్కడి వీధులూ, పెరళ్ళు, పెంకుటిళ్ళూ, పూరిపాకలు, నీటిలోని పడవలు, గుర్రబ్బండి లోంచి తొంగి చూసేవాళ్ళు ఇలా ఎందరినో తన గీతల్లో పొందుపరిచేవాడు. కొన్నింటిని తన మనసులో బంధించేవాడు. ముఖ్యంగా దృశ్యంలో లైట్ సోర్స్ ఎక్కడి నుంచి వస్తోందో, దాని ప్రకారం షేడ్లు వేస్తూ, అతను లైఫ్-స్కెచ్ లో మాస్టర్ అయిపోయాడు.

ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో నాలాంటి వాడెవడైనా ఇంటికి వస్తే, ‘ఒరేయ్, ఆ చాప మీద బోర్లా పడుకో,కాళ్ళు సగం మడిచి పైకెత్తు, అరిచేతుల మీద తల ఆనించి, నన్ను చూడు’ అనేవాడు. తర్వాత నా బొమ్మ ఎలా ఉందో చూస్తే, పొడుగు జడ, జళ్ళో పూలు, చేతులకు గాజులు, కాళ్ళకు పట్టీలు, ఉండేవి. తన మనసులో ముద్రించుకున్నవి, నా భంగిమ చూస్తూ వేసేవాడు. అరవ పత్రికల్లో అచ్చైన ప్రముఖ చిత్రకారులైన ధాణు గారు, వాసుగారు, గోపిగారు వంటి వారి బొమ్మలు కత్తిరించుకుని, ఒక ఆల్బం చేసి, అవి చూసి బొమ్మలు వేసి తీసుకువెళ్ళి వాళ్లకు చూపేవాడు. వాళ్ళ సలహాలు తీసుకుని,వాళ్ళు , ‘నీకో ప్రత్యేక స్టైల్ ఉంది, అలాగే మైంటైన్ చెయ్యి, గొప్ప చిత్రకారుడివి అవుతావు’


KRISHNA TOURS & TRAVELS
Latest Models for Comfort & Convenience
Manish Parikh
908-420-1784
www.manishtaxiandlimo.com
Safe and courteous drivers with over 10 years experience
All major credit cards accepted
Airport Services to JFK, Newark, Laguardia Philadelphia and other airports
Casino Trips to Atlantic City, NJ, Foxwoods and Mohegans, CT
US and Canada sight seeing Tour Packages (includes Washington D.C., Hershey Park, PA. New York City, Niagara Falls etc)
Weddings, Sweet 16, Social and Bachelor Parties group transportation.
www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com
Van Wyck Expwy Kennedy Airport
Astoria Blvd Grand Central Pkwy
LaGuardia Airport
NEWARK AIRPORT USE EXITS 14 or 13A
495 EAST Lincoln Tunnel
EXIT 170A
395 NORTH Washington
Niagara-on-the-Lake 9
Niagara Falls 18
Fort Erie 46
KRISHNA TOURS & TRAVELS
Latest Models for Comfort & Convenience
Manish Parikh
908-420-1784
ALL AIRPORTS AND CASINO TRIPS
SIGHT SEEING TOUR PACKAGE
FOR NEW YORK, WASHINGTON D.C.
NIAGARA FALLS
AND MANY OTHER DESTINATIONS
NEW YORK NIGHT LIFE
SWEET 16 & GIRLS/LADIES NIGHT OUT
SOCIAL & BACHELOR PARTIES
www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com
Safe and courteous drivers with over 10 years experience

అని దీవిస్తే, నమస్కరించి వచ్చేసేవాడు. వడ్డాది పాపయ్య బొమ్మ లు, నాయకుల బొమ్మలు సేకరించి ఆల్బం చేసేవాడు.

చదువుకుంటున్న రోజుల్లోనే రమణ 4-5 ఏళ్ళ వయసు న్న బాపు మేనల్లుడు రంగ (ఇప్పుడు అల్లుడు)తో ఆడుతూ సరదాగా కాలక్షేపం చేసేవాడు. ఆ ప్రేరణతోనే బుడుగు క్యారెక్టర్ సృష్టించాడు. ఆ పాత్ర మాటలు, బాపు దానికి రూప కల్పన చేసిన బొమ్మలు, చిరస్థాయిగా తెలుగు లోగిళ్ళలో నిలిచిపోయాయి.

1951-53 మధ్యలో రమణ బి.కాం చదువుతూ ఉండగా అతనికి ఆంధ్రపత్రికలో ఉద్యోగం వచ్చింది. అప్పుడు బాపు చేత ఇల్లుస్త్రేషన్ లు, కార్టూన్లు, ప్రత్యేక సంచికలకు కవర్ పేజీలు వేయించేవాడు. అవి చూసి, మిగతా పత్రికల వారు కూడా బాపు చేత బొమ్మలు వేయించుకునేవారు. 1955 లో బాపు అడ్వకేట్ గా ఎన్-రోల్ అయ్యేసరికి అతని తండ్రి స్వర్గస్తులయ్యారు. మంచి చిత్రకారుడిగా గుర్తింపు వచ్చిందికనుక, ఆ రంగంలోనే స్థిరపడాలని నిర్ణయించుకుని, బాపు లాయరు గిరీకి నీళ్ళు వదిలేసాడు. జె. వాల్టన్ థామ్సన్ కంపెనీ లో ఏడాదిన్నర పాటు ఆర్టిస్ట్ గా ఉద్యోగం చేసాడు బాపు. వాళ్ళు ఏదైనా లేఅవుట్ వెయ్యమంటే, గంటలో వాళ్ళ ఊహకు మించిన బొమ్మలు వేసి ఇచ్చేవాడు. మిగిలిన సమయమంతా ఖాళీగా ఉండడంతో బయటకు వచ్చి, *ఎఫిషియంట్ పబ్లిసిటీస్* అనే సంస్థలో "నెలకు 30 గంటలు మించి పని చెయ్యను' అన్న నియమంతో చేరాడు. ఏడాదిన్నర తర్వాత ఆ ఉద్యోగం వదిలి, ఎఫ్.డి.స్టివర్డ్స్ అనే పెద్ద సంస్థలో చేరాడు.చాలా పెద్ద జీతం కావడంతో ఇల్లు, కార్ వంటి సౌకర్యాలు సమకూరాయి. క్రింది వాటాలో తను, పైన రమణ కాపురం పెట్టేసారు. అందులోనే గోపుల్ గారనే గొప్ప ఆర్టిస్ట్ ఉండడంతో కొన్నాళ్ళు పని చేసి బయటకు వచ్చేసారు.

బాపుకు చిన్నతనం నుంచి లైఫ్ స్కెచింగ్ పై మక్కువ. అందుకే అతను గీసిన బొమ్మలు ఒక మూసలో ఉండవు. ఎఫ్ఫిసియంట్ పబ్లిసిటీస్ లో పనిచేస్తుండగా ఆయన వద్ద 16 ఎం.ఎం. మూవీ కెమెరా ఉండేది. ఉదయం 6 గం. బయల్దేరి దాని తో అనేక వీడియోలు చాటుగా తీసుకునేవారు. వాటిని తన రేఖా చిత్రాలకు ఉపయోగించుకున్నాడు. ఫోర్డ్ఫౌండేషన్ డైరెక్టర్ ఇజ్రేయిల్ కు చెందిన 'ఈసెన్ బెర్గ్' గారు బాపు గారి అభిమాని. ఆయన ఆల్ ఇండియా టూర్ కు వెళ్ళినప్పుడు బాపు గారిని కెమెరామెన్ హోదాలా కూడా రమ్మన్నారు. ఆయనతో దేశమంతా తిరిగి, ఫోటోలు తీసిన బాపు ఆయన్ను గాడ్-ఫాదర్ గా గౌరవిస్తా


This Page is sponsored by Pediatric and adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:
*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

*▪ Two convenient locations ▪*

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN, UNITED CONCORDIA, Horizon, MetLife, Aetna, CIGNA
**and many more**

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY
Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

రు. కొందరు బాపు చేతి రాత వంకరటింకరగా ఉందంటే, మరి కొందరు ముత్యాల్లా ఉంది అనేవారు. కొందరు విజిటింగ్ కార్డ్స్, శుభలేఖలు రాయించుకునేవారు. తర్వాత అది ఎంత పాపులర్ అయ్యిందంటే, 1994 లో బాపు ఫాంట్ ప్రింట్ మీడియా లోకి వచ్చింది.

బాపు చిన్నతనంలో హార్మోనియం వాయించేవాడు. హిందుస్థానీ సంగతులు అన్నీ దానిపై పలికించేవాడు. రేడియో అన్నయ్యగారు అప్పుడప్పుడు బాపుకు అవకాశాలు ఇస్తుం డేవారు. బడే గులాం అలీ ఖాన్ కచేరీలు, బిస్మిల్లా ఖాన్ గారి షహనాయి, హరిప్రసాద్ ఫ్లూట్, మెహ్దీహాసన్ గారి గజల్స్ అంటే బాపుకు ప్రాణం. బొమ్మలు గీస్తున్నా, పుస్తకాలు చదువుతున్నా, ఒక ప్రక్క సంగీతం మ్రోగుతుండేది. అలాగే సాజ్జిద్ హుస్సేన్ గారి మాండలిన్ విని ముగ్ధుడైన బాపు, ముత్యాల ముగ్గు సినిమాలో ఒక లవ్ సీన్ కి ఆయన చేత సోలో పెట్టించాడు. విశ్వవ్యాప్తంగా ఉన్న అనేక ఇన్స్ట్రుమెంటల్ సింఫనీ లు అన్నీ బాపు వద్ద ఉండేవి. కొన్నింటిని రాజాధిరాజు సినిమాలో వాడాడు. జాజ్ మ్యూజిక్ లోని కొన్ని పాపులర్ పాటల్ని బాపు హార్మోనియం తో వాయించి వినిపించేవారు.

బహుశా బాపు చదివినన్ని పుస్తకాలు వేరెవరూ చదివి ఉండరేమో ! తెలుగు, ఆంగ్ల సాహిత్యం, పురాణాలు, కావ్యాలు, అన్నీ చదివి చర్చించేవాడు. పుస్తకాలు కొని చదివి, కొన్నింటిని నాకు చదవమని ఇచ్చేవాడు. అందుకే బొమ్మలకై వచ్చే రచనలు క్షుణ్ణంగా చదివి, రచయిత మూలాంశం గుర్తించి, రచయిత ఊహకు మించిన బొమ్మలు వెయ్యగలిగేవాడు. దేవుడి బొమ్మలు వేసేటప్పుడు పురాణాలలోని వర్ణనలను గుర్తుకుతెచ్చుకునేవాడు. గ్రంథపఠనం, చదువుతూ సంగీతంవినడం అతని దినచర్య లో భాగం.

పదవ క్లాసు నుంచి ఇంగ్లీష్ సినిమాలు చూసేవాడు బాపు. హాస్య ప్రధానమైన చిత్రాలంటే ఇష్టపడేవాడు. బొమ్మలు వేసి పాకెట్ మనీ వచ్చిన రోజుల్లో రమణతో కలిసి, హాలీవుడ్




Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

క్లాసిక్స్ అన్నీ చూసేవాడు. ఫ్రెడస్టియర్, జీన్ కెల్లీ వంటి డాన్సర్ లు, చార్లెస్ లాటన్, జోసెఫ్ కాటన్, గ్యారీ కూపర్ వంటి హీరో లంటే బాపు కు చాలా ఇష్టం. వీడియో టేప్ లు వచ్చాకా బాపు ఇంట్లో కూర్చునే సినిమాలు చూసేవాడు. తనకు నచ్చిన సినిమాల డి.వి.డి లు కొని తెచ్చుకుని, అలా కొన్ని వేల సినిమాలు చూసాడు. బాపుకు సత్యజిత్ రే అంటే ఇష్టం.ఆయనలా సినిమా తియ్యాలన్న కోరిక ఉండేది. కొన్నాళ్ళు బాపురమణలు విజయ వాడలో జ్యోతి పత్రిక నడిపారు. అది ఆనతి కాలంలోనే చాలా పేరుగాంచింది. తర్వాత ఎందుకో పత్రిక మొత్తం సంపాదకులు రాఘువయ్య గారి చేతిలో పెట్టి, వాళ్ళ వాటాకు వచ్చిన లక్ష రూపాయిలు, ఒక ప్రెస్ తీసుకుని తిరిగి మద్రాస్ వచ్చేసారు. అప్పటికే రమణకు సినీ రచయితగా పేరుంది, బాపుకు మంచి కంపోజర్ గా, చిన్నగీతల్లో మంచి ఎక్స్-ప్రెషన్ ఇవ్వడంలో అనుభవం ఉంది. ఇద్దరూ స్క్రీన్-ప్లే రాసి నవయుగ వారికి చూపిస్తే, వారు పాటలు జోడించమన్నారు. 4 పాటలు మహదేవన్ గారితో రికార్డు చేయించి, నవయుగ వారు ఓకే చేసాకా, బాపు 'సాక్షి' సినిమాకు 25 రోజుల షెడ్యూల్ వేసి, పులిదిండిలో 19 రోజుల్లోనే షూటింగ్ పూర్తి చేసారు. 'సాక్షి' కి మంచి పేరు, అవార్డులు వచ్చాయి, ఇంగ్లిష్ లో టైటిల్స్ వేయించి, కేంద్ర ప్రభుత్వం రష్యా కు కూడా పంపింది. కాని, ఆ సినిమాలో జరిగిన పొరపాట్లు తెలిసిన బాపు, మళ్ళీ అవి పునరావృతం కాకుండా ఒక వెటరన్ డైరెక్టర్ లాగా 'బుద్ధిమంతుడు' సినిమా తీసారు. అది వంద రోజులు ఆడింది. సంపూర్ణ రామాయణం ట్రిక్ షాట్స్ అన్నీ రవికాంత్ నగాయిచ్ గారికి రంగుల బొమ్మలు వేసిచ్చారు బాపు. దానితో ఆయన పని సులువై, ఆ స్క్రిప్ట్ ను మద్రాస్ సినీ ఫీల్డ్ వారందరికీ చూపారు. బాపు స్క్రిప్ట్ లో ఎడమ ప్రక్క నటీనటుల హావభావాల ఫ్రేములు, కుడి ప్రక్క డైలాగులుంటాయి. ఇలా ఒక సినిమాకు 3000- 3500 ఫ్రేములు బాపు గీసేవాడు. ఈ స్టోరీ బోర్డు వల్ల అనేక లాభాలు ఉన్నాయి. యూనిట్ మొత్తానికీ జరగబోయే సన్నివేశం తెలుస్తుంది.ఆర్టిస్ట్-లకు ప్రధానమైన మూమెంట్ లు, ఎక్స్-ప్రెషన్ లు తెలుస్తాయి. ముఖ్యంగా నెగటివ్ ఫిలిం గొప్పగా ఆదా అవుతుంది. 150 నిముషాలకు, 2 లక్షల అడుగులు పైగా ఫిలిం పట్టే కాలంలో బాపు కు 35 వేల అడుగులకు మించేది కాదు. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో 50 సినిమాలకు పైగా తీసిన బాపు అనిల్ కపూర్, రాజేంద్రప్రసాద్ ,నూతన్ ప్రసాద్ వంటి మంచి నటుల్ని పరిచయం చేసాడు. ఎన్.టి.ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బాపు-రమణల్ని పిలిచి, 5వ తరగతి వరకూ పిల్లలకు వీడియో పాఠాలు తియ్యమన్నారు. ఆ సమయంలో బాపురమణ లు సినిమాలకు కొన్నాళ్ళు దూరంగా ఉంటూ, 3 వ తరగతి వరకూ అద్భుతంగా పాఠాలు తీసారు. వాటికి ఎ.ఆర్.రహమాన్ గారితో రీ-రికార్డింగ్ కూడా చేయించారు. ఆ తర్వాత ప్రభుత్వం మారి, ఆ విషయం పట్టించుకోక పోవడంతో తిరిగి సినీరంగ ప్రవేశం చేసి, పెళ్ళిపుస్తకం, మిస్టర్ పెళ్ళాం లాంటి సినిమాలు తీసారు. రాంబంటు సినిమా తీస్తుండగా భాగవతం సీరియల్ కోసం ఈ–టివి వారి పిలుపు వచ్చింది. ఆరేళ్ళు కష్టించి భాగవతాన్ని ఒకకళాఖండం గా రూపొం దించారు. అందులో బాపురమణల ప్రతీ ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లాగా అనిపిస్తుంది.

బాపు అడ్వకేట్ గా నమోదు అయ్యాకా, ఫిలిం సెలబ్రిటీ కుటుంబం నుంచి వచ్చిన భాగ్యవతిని పెళ్లి చేసుకున్నాడు. సినీ రచయతగా స్థిర పడ్డాకా, రమణ సాహితీ కుటుంబం నుంచి వచ్చిన నండూరి వారమ్మాయి శ్రీదేవిని పెళ్ళాడాడు. వీళ్ళ కుటుంబాలు పిల్లాపాపలతో సహా పాలు నీళ్ళలా కలిసిపోయాయి. శ్రీరామరాజ్యం స్క్రిప్ట్ పూర్తిగా తయారు చేసి ఇచ్చాకా, రమణ అర్ధరాత్రి హఠాత్తుగా కన్నుమూసాడు. వాళ్ళిద్దరిదీ వీడని బంధం. బాపుకు రమణ లేకపోవడం పెద్ద లోటు అయినా, ఆ రాములవారి దయతో సినిమా పూర్తి చేసాడు.

**ముక్తాయింపు:**

బాపు తనకు ఊహ తెలిసిన 70 ఏళ్ళలో ఏ ఒక్క క్షణం వృధా పరచకుండా ఏదో ఒక కళకు అంకితం అయ్యాడు. అతడు నిజమైన కళాప్రపూర్ణుడు . అటువంటి వాడు యుగానికి ఒక్కడు పుడతాడు. బాపు కు సమకాలీకులు అవ్వడం మన అదృష్టమైతే, అతను బాల్యం నుంచి నా ప్రాణ స్నేహితుడు అవడం నాకు దేవుడిచ్చిన వరం! ("***అచ్చంగా తెలుగు***" ఇంటర్నెట్ పత్రిక సౌజన్యంతో)

తెలుగుజ్యోతి ప్రకటనదారులని ప్రోత్సహించండి!
ఆర్థిక పరిపుష్టికి సహకరించండి !!

## చేరా మాస్టారు

డాక్టర్ వైదేహి శశిధర్

తెలుగు సాహిత్యం తో పరిచయం ఉన్నవారందరికీ చేరా (శ్రీ చేకూరి రామారావు) మాస్టారితో కనీసం పరోక్ష పరిచయం ఉండే ఉంటుంది. తెలుగు సాహిత్యంతో, తెలుగుభాషతో ఆయన కున్న విస్తృతమైన అనుబంధం, అభినివేశం వల్ల. ఆంధ్రజ్యోతిలో ప్రతి ఆదివారం చేరాతలు వచ్చే రోజుల్లో నేను అంతగా వాటిని ఫాలో అవలేదనే చెప్పాలి. కాలేజీ చదువు, మెడికల్ ఎంట్రన్స్ ప్రిపరేషన్ తో తలమునకలైన రోజులు అవి. అయినా ఇప్పుడు లబ్దప్రతిష్ఠులైన అప్పటి వర్ధమాన కవులను ఎందరినో ఆయన తన చేరాతలలో పరామర్శ చేయటం, నేను అప్పుడప్పుడూ చదవటం నాకు ఇప్పటికీ గుర్తు.

1995 లో నా ప్రవాస జీవితం మొదలైనప్పటినుండీ దాదాపు ఆరేడేళ్ళ వరకూ సాహిత్యంతో సాన్నిహిత్యం తగ్గిందన్నది నిజం. కొంత నా చదువు, రెసిడెన్సీ,ఇతర బాధ్యతలు, వ్యాపకాల తో తీరిక లేకపోవటమే కాకుండా, ఇప్పటిలా వెబ్ పత్రికలూ, బ్లాగులు, ఇతర మాధ్యమాల ద్వారా తెలుగు సాహితీవాతావరణంతో సంబంధం కొనసాగించే అవకాశం లేకపోవటం మరో కారణం. అయితే ఆ తర్వాత రెండు మూడేళ్ళ లోనే ఏవికేఎఫ్ పుణ్యమా అని చేరా పుస్తకాలలో సింహభాగం మా లైబ్రరీ లో చోటు చేసుకున్నాయి. ఆయన పుస్తకాలు చదివినప్పుడు నన్ను ఆకర్షించింది కవిత్వం పట్ల ఆయనకున్న ప్రేమ. గురజాడ మొదలుకొని వర్ధమాన కవుల వరకూ వారి వారి కవిత్వాల్లోనివిశేషాలని ఎంతో ఉత్సాహం తో, నిష్పక్షపాతంగా పరామర్శ చేసే లక్షణం. అలాగే విమర్శ లో వారు చూపించే సంయమనం, పాజిటివ్ దృక్పధం కూడా నన్ను ఆకట్టుకుంది. తన బాల్యం గురించి, స్నేహితుల గురించి, గురువుల గురించి, తానూ నివసించిన ప్రదేశాల గురించీ చక్కటి శైలిలో, నిరాడంబరమై భాషలో ఆయన వ్రాసిన అనేక వ్యాసాలలో ఆయన హృదయ సౌకుమార్యం తెలుస్తుంది.

చేరా మాస్టారు భాషాశాస్త్రవేత్త. చాలా మంది భాషా శాస్త్రవేత్తలు శాస్త్రీయంగా, తులనాత్మకంగా భాషను విశ్లేషించే ప్రక్రియలో సాహిత్యాన్ని ఆ విశ్లేషణామాధ్యమంగానే పరిగణించడం జరుగుతుంది. అంటే సాహిత్యాన్ని మేధస్సుతో విశ్లేషించే క్రమంలో హృదయంతో స్పందించక పోయే అవకాశం ఉంది. కారణం వారి దృష్టి ప్రధానంగా భాష, వాక్య నిర్మాణం, వాక్య ప్రయోగాలపై ఉండ టమే. అందులో అసహజమేమీ లేదు కూడా. అయితే చేరా మాస్టారు


THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

**VENKAIAH DAMA MS PE. CLU. ChFC**


143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES


అనగనగా తెలుగు అమెరికా లో....
అమ్మా! ఈ పరుపు యొక్క స్ప్రింగ్ యాక్షను గమనించండి—
FURNITURE
బెంచి కింద కొట్టడితే పైకి ఎందుకెగురుతుందో ఇలాగ నేర్చుకుందాం!
కొత్త గొడుగు! నిన్ననే కొన్నాడు!
నే తాగనని తెలుసు కదే బుజ్జీ! తాగితే — కళ్లకి ఇద్దరు కనబడతారు — హడిలి చస్తాను.
మినిస్టర్లంతా జన్మభూమి లో మునిగి పోయి వున్నారండి
కళ్లు బాగ్గా కనబడుతున్నాయా? ఆ నర్సు కనబడుతోందా?


నీపాడకిఇత్తే -
ఆలపించుచుంటావి
ఇందుమూడికి స్టాంబోరి
పళ్లా వృణకుడ
సంగీతమే రాదు
నే నారేసుకుంటాగానీ మీరు
బట్టలు పిండివ్వడం చాలు
రిగ్గింగ్ లూ ఓవరాక్షను పనికి రాదంటే విన్నరా - చూడండి
నూటపదిశాతం ఓట్లు పోలైనాయి రిగ్గింగ్
అన్నారంటే ఏ అనరుమరి!
సీరియల్ కి టైమయిపోతోంది -
నా పెన్నుగానీ చూసేవురా?
పెళ్ళవగానే పేకాట మానేస్తానని
ఒట్టేశారు గదండీ
కదిత్తే పీకపిసుకుతా
చూరుకురుస్తోంది
కొస్త చూడండి అని
నెల్లాళ్లనించి
మొత్తుకుంటున్నాన!
కొత్త మేనేజరు దొంగపీనుగరోయ్
మనం మాటాడుకునే వన్నీ
పిల్లిలా వెనకొచ్చేవచ్చి
వింటాడు జాగర్త
URGENT
మాంగల్యం తంతు... బాబూ-
జారుడు ముడి వేయరాదు
పీటముళ్ళు వేయవలె- ఇది
శాశ్వత బంధము-
... నా... మమ జీవన..




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

భాషాశాస్త్రాన్ని ఎంతగా ప్రేమించారో సాహిత్యాన్ని అంతగానే ప్రేమించారు. మంచి కవిత్వానికి, సాహిత్యానికి స్పందించి ఆనందించారు. బహుశా ఆయన స్వయంగా కవి కావడం అందుకు కారణం కావచ్చు. 2007 సం.లో మా నాన్న గారు, సి.ఎస్. రావు గారు, అమెరికా వచ్చినప్పుడు నా లైబ్రరీలో ఉన్న చేరా మాస్టారి పుస్తకాలన్నీ ఇష్టంగా చదివేవారు. నేను హాస్పిటల్ నుంచి రాగానే కొన్ని సాయంత్రాలు ఆయన పుస్తకాల గురించి, రచనా శైలి గురించి, నరసరావు పేట, విశాఖ పట్టణం పై ఆయనకున్న ప్రేమ గురించి మా నాన్నగారితో చర్చించటం ఇంకా గుర్తే.

2009 సం.లో మొదటసారిగా మా నాన్నగారు చేరా గారిని కలిసారు. వారిద్దరూ ఎంతో ఇష్టంగా సాహిత్యం గురించి అనేక విశేషాలు ముచ్చటించుకున్నారు కూడా. ఆ సందర్భం లో నా ***నిద్రితనగరం*** కవితా సంకలనానికి ముందు మాట వ్రాయమని ఆయనను అడిగితే, మీరే రాయవచ్చు కదా అని మా నాన్నగారి తో అన్నారట. తనకి అంకితం ఇస్తున్న పుస్తకానికి తానే ముందు మాట వ్రాయటం సరి కాదని నాన్నగారు జవాబిచ్చారు.అప్పుడు చేరాగారు అనేక వ్యాసంగాలతో, పనులతో తీరిక లేకుండా ఉన్నారు. చాలా పనులు ఉన్నాయి, సకాలంలో ముందుమాట రాయగలనో లేదో అని సంకోచిస్తూనే నా కవితలు తీసుకున్నారట. అయితే ఆ తర్వాత నాలుగైదు రోజులలోనే నాన్నగారికి ఫోన్ చేసి "ముందుమాట రాసేసాను,వచ్చి తీసుకెళ్ళండి" అని చెబితే నాన్నగారు ఆశ్చర్యపోయారట. అంతేకాదు వారి ఇంటికి వెళ్ళినప్పుడు ఎంతో ఉల్లాసంగా నా ***నిద్రితనగరం*** కవితలను గురించి మాట్లాడి ఆవిష్కరణ సభ పెట్టాలని కూడా అన్నారట. ఏ మాత్రం పరిచయం కూడా లేకుండానే నా కవితా సంకలనానికి సహృదయతతో "*అచ్చమైన కవితా స్వరూపిణి వైదేహి*" అన్న మకుటంతో ముందు మాట వ్రాసారు. కవిత్వాన్ని చదివి ఆయన పొందే ఆనందం, కవిత్వాన్ని ఎక్కడున్నా ప్రోత్సహించాలనే తపన మన హృదయాల్ని తాకుతాయి.

ఆతర్వాత నేను ఒక ఫామిలీ ఫంక్షన్ కోసం ఒక వారం రోజుల పాటు ఇండియా వెళ్ళాల్సి వచ్చింది. అప్పుడు ఆయనను కలవటానికి వెళ్లాను. అదే మొదటసారి ఆయనను చూడటం. ఎంతో ఆప్యాయంగా మాట్లాడి తన పుస్తకాలు కొన్ని ఇచ్చారు నా నిద్రిత నగరం గురించి ఎంతో సంతోషంగా మాట్లాడారు. కేవలం వెబ్ పత్రిక లలోనే కాక తెలుగునాట అచ్చు పత్రికలలో కూడా కవిత్వం ప్రచురించమని,ఇంకా విరివిగా కవిత్వం వ్రాయమని అన్నారు. అంతేకాదు నేను రాయబోయే కొత్త కవితలను తనకి పంపమని చెప్పారు. ఈ మెయిల్ అడిగితె తను అంతగా కంప్యూటర్ వాడనని, రెగ్యులర్ మెయిల్ లో పంపమని కూడా చెప్పారు. ఆయన అడిగినట్లు నా కవితలు పంపుదామని అనుకుని కూడా,నా వృత్తి వ్యాసంగాలలో తీరిక లేకపోవడం, కొంత బద్ధకం ఒక కారణమయితే, నా కవిత్వం గురించి నేను ప్రస్తావించడానికి సందేహించడం, ఒక అంతర్ముఖత్వం కూడా ముఖ్య కారణమే. అయినా ఆయన అడిగినట్లు నా కవితలు పంపలేకపోయానన్న విషయం నన్ను అప్పుడప్పుడూ ఇబ్బందికి గురిచేయడం మాత్రం సత్యం. ఆ తర్వాత 2010 వేసవి లో మరోసారి నేను, నాన్నగారు ఆయన్ని కలిసి మాట్లాడాము. ఆయన వ్రాసిన పుస్తకాల గురించి,భాష గురించి ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. ఆయన వ్రాసిన పుస్తకాలలో చాలా భాగం నా దగ్గర వున్నాయని చెప్పినప్పుడు చిన్న పిల్లవాడిలా సంతోషపడ్డారు. ఏ యే పుస్తకాలు ఉన్నాయో,నేను ఏ పుస్తకాలు చదివానో,వాటి పట్ల నా అభిప్రాయాల్ని అడిగి మరీ తెలుసుకున్నారు. నేను రెండవ సంకలనం తేవాలని, ఇంకా తరచుగా, విస్తృతం గా రాయాలని మళ్ళీ మళ్ళీ చెప్పారు. ఆ తర్వాత నాకు నాలుగేళ్ల పాటు ఇండియా వెళ్ళడానికి కుదరనే లేదు. మొన్న జనవరి లో (2014) నాన్నగారు వారిని చూడటానికి వెళ్ళినప్పుడు వారి ఆరోగ్యం సరిగా లేదని,ఎక్కువ మాట్లాడలేకపోయారని చెప్పినపుడు చాలా బాధ పడ్డాను. నా రెండవ సంకలనానికి ముందుమాట పాపినేని శివశంకర్ గారితో, పీఠిక చేరా మాస్టారితో వ్రాయించాలని మా నాన్నగారు చాలా అనుకున్నా వారి ఆరోగ్య పరిస్థితి చూసి అడగలేక పోయారు. నా కవితా ప్రస్థానం లో తొలి అడుగైన నిద్రితనగరాన్ని ఎంతో సహృదయతతో, అభిమానించి ప్రోత్సహించిన చేరా మాస్టారు ఆరోగ్యం సహకరించక మొన్న ఏప్రిల్ లో జరిగిన నా పునశ్చరణం పుస్తకావిష్కరణ సభకు రాలేక పోవటం నాకెప్పటికీ లోటుగానే మిగిలి పోతుంది. తిరిగి వచ్చేసే ముందు నా పుస్తకాలు ఇవ్వటానికి వారి ఇంటికి వెళ్ళాము. వారు రాత్రంతా ఇబ్బంది పడి నిద్రలేక అప్పుడే నిద్ర పోయార

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning and Preparation*
- *Accounting and Auditing Services*
- *New Business Setup*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*
- *For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL ME AT 732-539-0924*

ని వారి అమ్మాయి ద్వారా తెలిసింది. అక్కడే దాదాపు అరగంట పైగా కూర్చుని ఆమెతో వారి గురించి మాట్లాడాము. వారిని నిద్ర లేపుతామని ఆమె అన్నా, అలసి నిద్రపోతున్న ఆయనను డిస్టర్బ్ చేయడం ఇష్టం లేక మళ్ళీ వస్తామని పుస్తకాలు ఆమెకు ఇచ్చి వచ్చేసాము. కానీ ఆ మర్నాడు రాత్రే నా ప్రయాణం ఉండ టం వల్ల ఒ సారి వెళదామనుకుని కూడా ప్రయాణపు హడావుడి లో వెళ్ళలేక పోవటం నాకు ఇప్పటికీ బాధ కలిగించే విషయం. జులై మాసం చివరి వారం ఒక సూర్యాస్తమయ సమయం లో చేరా మాస్టారి మరణం గురించి విన్నాను.

*"అంతములేని ఈ భువనమంత పురాతన పాంధశాల*
*విశ్రాంతి గృహమ్ము, అందు ఇరు సంజెలరంగుల వాకిళుల్"*

అన్న దువ్వూరి పద్యం గుర్తుకి వచ్చింది. కవులు రచయితలూ విమర్శకులు సాహిత్యవేత్తలు కోకొల్లలుగా ఉంటారు. కాని చేరా మాస్టారిలా సహృదయులు, స్నేహశీలులు, నిరాడంబరులు అయి న సాహిత్య వేత్తలు మాత్రం నాకు తెలిసి బహు కొద్దిమంది మాత్రమే. ఈ వ్యాసం వారి జ్ఞాపకాల్ని గుర్తు చేసుకునే నివాళి మాత్రమే కానీ,వారి సాహిత్యసమీక్ష కాదు. నిజానికి ఆయన సాహిత్య కృషి గురించి,భాషాశాస్త్రానికి చేసిన సేవ గురించి వ్రాయాలంటే ఒక్క వ్యాసం తో అయ్యే పని కూడా కాదు.

వారికి నా శ్రద్ధాంజలి.

## మళ్లీ కలుద్దాం!

శ్రీమతి భావరాజు భారతి

వేసవిలో రోజు ప్రొద్దుటే ఒక గంట సేపు నడవడం నాకు అలవాటు. నాలాగే నడిచే మరొక తెలుగు దంపతులని కలుస్తుం టాను అప్పుడప్పుడు. కలసినప్పుడల్లా నేను వాళ్ళని, వాళ్ళు నన్ను మర్యాదగా "మా ఇంటికి తప్పకుండా రండ"నో, "కలవా లండీ, తీరికగా ఖబుర్లు చెప్పుకోవాలి", "ఇల్లా దారిలో పిచ్చాపాటి కన్నా ఇంట్లో మాట్లాడుకుందాం." అంటూనే సంవత్సరాలు గడిచిపోతున్నాయి. అలా అప్పుడప్పుడు కలుస్తూనే, ఒకరింటికి ఒకరు వెళ్ళకుండానే, ఆ దంపతుల పేర్లు (విమలగారు, శర్మగారు అని), వాళ్ళు అమెరికా ఎప్పుడువచ్చింది, ఇండియాలో ఏవూరి నించి వచ్చారో, వాళ్ళ చదువులు-ఉద్యోగాల గురించి, వాళ్ళ వివాహం ఎప్పుడయినది, పిల్లలెందరు, వాళ్ళ చదువు సంధ్యలు, పిల్లల పెళ్ళిళ్ళు, మనుమలెంతో మాత్రమే కాకుండా, ఆ దంపతుల తల్లితండ్రులు, వాళ్ళపుట్టు పూర్వోత్తరాలు కూడా నేను కనుక్కోవ డం, వాళ్ళు కుడా నా గురించి, మావారి గురించి, పిల్లల గురించి, మనుమల గురించి కూడా చాలానే తెలుసుకున్నారు. ఎన్నోసార్లు ఇంటికి వచ్చాక మావారితో విమలగారు, శర్మగారు నడుస్తూ కనిపించారనీ, సరదాగా మాట్లాడుకున్న మాటలు, ఆరోజు మాట్లా డిన ప్రత్యేకమైన టాపిక్, వచ్చి పోయే బంధుమిత్రుల గురించి మాట్లాడుకున్నాం అని చెప్తూ ..."వాళ్ళని మనింటికి పిలవాలండి" అంటూనే, రోజులేకాదు, ఎన్నో వేసవిలు కూడా దొర్లిపోతున్నాయి.మనందరికీ ఎప్పుడో ఒకప్పుడు, షాపింగ్ లోనో, పార్టీల లోనో, ఎక్కడో అక్కడ తరచుగా 'కలవని' మిత్రులు కలిస్తే అనుకో కుండా "ఈసారి మా ఇంటికి రావాలి మీరు" అనేస్తుంటాం. అవతల వాళ్ళు కూడా "మళ్లీ వచ్చినప్పుడు తప్పకుండా వస్తామండి" అంటారు. అదొక ఆచారము, మర్యాద, లేదా లాంఛనం అను కుంటాను.

నా చిన్నప్పుడు అమ్మతో బజారుకి వెళ్ళినప్పుడు, అమ్మ అలాగే, ఓ అరగంట మాట్లాడి, పక్కవీధి పిన్నిగార్ని, "మా ఇంటికి తప్పకుండా వీలు చేసుకుని రండి" అని, ఆ పిన్నిగారు కూడా "అవునండి, లలితగారూ, మీరు కుడా మా వీధి వైపుకొస్తే మాత్రం తప్పకుండా మా ఇంటికి రండి" అన్నప్పుడల్లా నేను అనుకునేదాన్ని, అమ్మ, ఆ పిన్నిగారు అల్లా అనడంలో అసలైన అర్థం ఏమిటని? ఏదో రమ్మన్నా మాటవరసకి, మర్యాదకి కానీ తీరా ఒక రోజు ఆ పిన్నిగారు మా ఇంటికి వచ్చి తలుపు తట్టి లోప లికొస్తే మా అమ్మ తప్పకుండా ఆశ్చర్య పడుతుందని నా కనిపిం చేది. అదే మా అమ్మ తటస్తంగా పిలిచిన పిన్నిగారింటికి పనిగట్టు కు వెళ్తుందా? రెండూ జరగలేదు. చాలా సార్లు ఇద్దరూ కలవడం, ఒకరినొకరు నవ్వుతూ, "మనం కలవాలండి" అనడం పరిపాటి

// SUBRAHMANYAM GANTI

M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

అయిపోయింది. కొన్నిసార్లు ఇలా జరిగాక, చివరకి ఒకసారి, అమ్మ అనుకోకుండానే నన్ను ఆ పక్కవీధి పిన్నిగార్ని పేరంటానికి పిలవ మనడం, ఆవిడా సంతోషంగా వస్తాననడం జరిగాయి. అప్పటినుంచి నాకు గుర్తున్నంత వరకు వాళ్ళిద్దరూ ఒకళ్ళ ఇళ్ళకి ఒకళ్ళు వెళ్ళడంతో మంచి స్నేహితులయ్యారు.

మా అమ్మతో ఒకసారి ఇదే విషయం గురించిమాట్లాడితే, ఎంతో తేలికగా, ఈ మాత్రం తెలిదా అన్నట్టు, “పిలిచిన వారింటికి వెళ్తారు కానీ పిలవని పేరంటానికి ఎవరు వెళ్తారు!” అంది. తన చిన్నప్పటి రోజులలో చాలామటుకు దగ్గరున్న బంధువులని, పక్కింటి, పొరిగింటి మిత్రులని, పెళ్ళిళ్ళకి, ఒడుగులకి, సీమంతాలకి, నామకరణాలకి, లేదా వ్రతాలనో, నోములనో, బొమ్మల కొలువులకో ఆయా వేడుకలకి తమ ఇంటికి ఆహ్వానిస్తూ ప్రత్యేకంగా వాళ్ళింటికి వెళ్లి బొట్టుపెట్టి ఇంట్లో అందర్నీ వీలుచేసుకుని మరీ రమ్మనడం పద్ధతి. అదేకాదు, ఆవిధంగా కలిసినప్పుడు, వూరిలోని వింతలూ, విశేషాలతో బాటు, ఉబుసుపోక మాటలు చెప్పుకునేవారు. అమ్మ అన్నట్టు, ఇల్లు కదలకుండా, ఫోనులు, టి.వి.లు, వార్తాపత్రికలు, ఉన్న ఈ రోజులలో ఆ పద్ధతే పోయింది అని చిన్న విచారం వెళ్ళబుచ్చింది ఓ ఇరవై క్రితం. పెళ్ళి శుభ లేఖని కూడా, వీలయినంతవరకు దగ్గరున్న బంధు మిత్రులకు పోస్ట్ లో కాక, వాళ్ళ ఇళ్ళకి వెళ్లి బొట్టు పెట్టి పెళ్లి పత్రిక కూడా చేతికందించి ఆహ్వానించాలన్న పద్ధతున్న మా అమ్మకి, ఇప్పటి ఈవైట్ ఆహ్వానాలు, ఫేస్ బుక్ పిలుపులు, గురించి వింటే అమ్మ ఏమనేదో అనుకుంటూ వుంటాను అప్పుడప్పుడు.

మరి అమెరికా మాటకొస్తే, మా అమ్మ కొన్నేళ్ళక్రితం అమెరికాలో మా ఇంటి కొచ్చినప్పుడు, "అదేమిటే ప్రక్క ఇంటి వాళ్ళు కూడా, ఫోనులో రమ్మనో, వస్తామనో, రావచ్చా అనో, అంటారేమిటి? ఇప్పుడేగా ఆవిడ నువ్వు ఇంటిలోకి రావడం కిటికీ లోంచి తొంగిచూసింది." అంటూ ఆశ్చర్యపడేది. నేను అమ్మకి, "ఈ దేశంలో ఎవరింటికి చొరవగా తలుపు తట్టి వెళ్ళరు. ముందుగా ఫోనులో, మనం ఇంట్లో వున్నామో, లేదో, తీరా వాళ్ళు వద్దామనుకున్నప్పుడు మనం మరొక పనిలో ఉంటామేమో లేదా వాళ్ళ రాకతో మన పనికి భంగమేమో, ఇల్లా ఆలోచిస్తారు. వచ్చినా ఎంతసేపు ఉంటారో కూడా చెప్తారు. అవతలవాళ్ళు కుదరదన్నా, కాదన్నా బాధపడరు. కొన్నేళ్ళగా అమెరికాలో ఉన్నందు


# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

**We handle the health care needs of infants, children and adolescents.**

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

కు ఈ పద్ధతి మాకంతా కొంతవరకు అలవాటయింది. అమెరికాలో కూడా "Hello, how are you?" అన్నట్టే, బాగా పరిచయం ఉన్నవాళ్ళు "Please drop in", "call us when you are in the neighborhood" లాంటి వాక్యాలు అనడం వింటూనే ఉంటాము. ఒక ప్రక్క ఇల్లాంటి మాటలు అప్పుడప్పుడు వింటున్నా, అమెరికాలో "పిలవని పేరంటానికి" వెళ్ళరు అని చెప్పాను అమ్మకి. "మనదేశంలో ఎన్నిసార్లు మనం ఎక్కడికో వెళ్ళాలనుకునే ప్రయత్నంలో వుండగా, ఎవరో తలుపు తట్టడం, చిరునవ్వుతో రమ్మని, మంచినీళ్ళ తో మొదలుపెట్టి, కాఫీ, పలహారాల తరవాత, వచ్చిన వాళ్ళు, ఎప్పుడేళతారా ఆని మనం ఎదురుచూడడం ఎన్నిసార్లు జరగలేదు!" అని గుర్తు చేశాను. పోనీ కదా, అంత దూరంవచ్చాం, మన వాళ్ళని చూసి వెళ్దామని మనం ఇంటిదాకా వెళ్తే తాళం ఎదురవడంతో అదో నిరాశ! అందుకే ఇక్కడి పద్ధతే సరైనదని చెప్పాను.చివరగా, ఇంతకుముందు చెప్పిన విమలగారు, శర్మ గారు ఈమధ్య కనబడినప్పుడు, చెట్టుక్రింద నుంచుని దోమలు తోలుతూ, మామూలు ఖబుర్లయ్యాక, శర్మగారు నవ్వుతూ అన్నారు "మీకొక సలహా ఇస్తాను. మేము ఇడ్లీలు పట్టుకొస్తాం, మీరు చట్నీ, సాంబార్ తీసుకురండి. పార్క్ బెంచి మీద కూర్చుని తింటూ, ఖబుర్లు చెప్పుకుందాం." అన్నారు. పైకి ముగ్గురం నవ్వేశాము బాగుంది సలహా అనుకుంటూ. వాళ్ళు అటు వెళ్ళగానే, అమ్మ అన్నమాట గుర్తుకొచ్చింది. "రమ్మన్న వాళ్లింటికి వెళ్తారు కానీ పిలవని వారింటికి ఎవరు వెళ్తారని" దానికెంత అర్ధమున్నదో ఆలోచిస్తే అనిపించి, ఈసారి విమలగారిని, శర్మ గారిని తప్పకుండా మాఇంటికి ఫలానా రోజు, ఫలానా టైముకి రమ్మని సరియైన పద్ధతిలో పిలవాలని నిశ్చయించాను,

"మళ్లీ కలుద్దాం" అనకుండా.

---

ఆంధ్రచిత్రకారులు అన్నపుడు అడవి బాపిరాజు , దామెర్ల రామారావు, మొక్కపాటి కృష్ణమూర్తి.. వంటి పేర్లు చెపుతారు కానీ బా పు అని ఎందుకనరు? అనే ప్రశ్నకు "నా బొమ్మల గురించి నాకు బాగా తెలుసు కనక ఎవరెలా పేర్కొన్నా అంత పట్టింపు లేదు. " అని బాపు సమాధానం. "బాపు శైలికి ఏదైనా ప్రత్యేకమైన పేరుందా? "ఇది బాపు బొమ్మే అయుంటుందని చెప్పవలసింది నేను కాదు. చూసేవాళ్లు. అలాగే 'ప్రత్యేక' శైలీనూ." అన్నదీ బాపూ సమాధానమే (ఎం.బి.ఎస్.ప్రసాద్ వ్రాతల్నుంచినుంచి ఎత్తేసినది)

---


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**


We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

## హౌస్ వైఫ్

శ్రీమతి శ్యామలాదేవి దశిక

North Brunswick, NJ



ఏమిటీ? మీకు వంకాయ మసాలా కూరా, పెరుగువడలు తినాలని వుందా అలాగే! దానికేం భాగ్యం, వీలుచూసుకుని చేస్తా లేండి. మీఅందరి కోరికలు తీర్చడానికే కదా నేను వున్నది. ఇంట్లో వున్న ది నలుగుర మే అయినా ఎవరి రుచులు వాళ్ళవి. ఎవరి రూల్స్ వాళ్ళవి. అమెరికాలో ఇన్నేళ్ళ నుంచీ వుంటున్నా ఆంధ్రాభోజనం తప్ప వేరే తిండి మీరు ముట్టు కోరు. వరసగా రెండు రోజులు అన్నం తింటే "అయి నీడ్ సంథింగ్ డిఫరెంట్" అంటాడు వాడు. ఇక ఆ పిల్లకు ఏ భోజనమూ అవసరంలేదు. ఎప్పుడంటే అప్పుడు "ఐ వాంట్ ఇడ్లీ ... ఐ వాంట్ దోసా....మేక్ సమోసా" అంటూ వాటిమీదే బతికేస్తుంది! అడిగిన వన్నీ అమరుస్తున్న నన్ను మెచ్చుకోవటం పోయి, అందరూ నా మీద పెత్తనం చెలాయించే వాళ్ళే. తినేటప్పుడు లొట్టలేసుకుంటూ తింటారు. కానీ చేస్తున్నప్పుడుమాత్రం తలా ఒకరకంగా ముగ్గురూ నా మీద విరుచుకు పడతారు. మీకు నూనె వాసన పడదు. వాడికి వాసనలు గిట్టవు. అది చప్పుడు వినిపిస్తే చాలు చిందు లేస్తుంది! నూనె వాడకుండా, వాసనలు రాకుండా, చప్పుడు చెయ్యకుండా, మీ అందరికీ కావాల్సినట్టు వండివార్చటానికి నేనేమన్నా "వంట దేవతనా"? ఏమన్నా అంటే ఇంట్లోనే కదా వుంటావు. మేము లేనప్పుడు చెయ్యి అంటారు. అలా అని ఎన్ని పనులు చెయ్యగలను? ఏమిటీ? ఆఫ్టాల్ వంకాయ కూర, వడలు చెయ్యడానికి ఇంత ఉపోద్ఘాతం ఎందుకూ అంటారా?

ఎందుకూ అంటే కారణం వుంది కనుక. మీకు తినాలని వున్నా చెయ్యడం కుదరదని చెప్పడానికే ఇంత చదువు చదవాల్సివచ్చింది. నా కొడుకు ఇంతకు ముందే చెప్పి వెళ్ళాడు, ఇవ్వాళ వాడి బెస్ట్ ఫ్రెండ్ మార్క్ మనింటికి వస్తున్నాడనీ...ఈ రోజు వాసన లొచ్చే మన వంటలేమి చెయ్యడానికి వీల్లేదని ఆర్డరు వేసి మరీ


# Simhadri M Gupta MD

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

| | |
|---|---|
| 2 Lincoln Highway, Suite 302 | 81 Veronica Avenue, suite 201 |
| Edison, NJ 08820 | Somerset, NJ |
| Telephone: 732-548-1770; 732-548-1778 | Fax 732 548-1772 |

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

వెళ్ళాడు! "వాసనల గురించి అంత వర్రీ అయ్యేవాడివి నువ్వే వాళ్ళింటికి వెళ్ళచ్చు కదరా" అన్నా. అలా కుదరదుట! ఇద్దరూ కలిసి మనింట్లో ఏదో మూవీ చూస్తారుట. ఇద్దరూ కష్టపడి సినిమా చూస్తుంటే, నేను వాళ్లకు ఫ్రెష్ గా వేడి వేడిగా నా స్పెషల్ పీజ్జా, గార్లిక్ బ్రెడ్ చేసి పెట్టాలిట! పైగా అంటాడు "మార్క్ వాళ్ళ అమ్మ నీలా ఇంట్లో కూర్చోదు. షి ఈజ్ ఎ వర్కింగ్ వుమన్. వుయి కెనాట్ ఆస్క్ హర్ టు కుక్ ఫర్ అజ్" అంటూ వినయం వొలక పోసాడు!

ఏమిటీ ... అయితే రేపు చేసెయ్యమంటారా? చెప్పాను కదా నాకు అందరూ బాసులే అనీ. మీ అమ్మాయికి ఎల్లుండి నుంచీ ఎగ్జామ్స్ ... పేపర్సు గట్రా వున్నాయిట. ఇంట్లో ఎటువంటి చప్పుళ్ళు వినిపించటానికి వీల్లేదని వార్నింగ్ ఇచ్చేసింది. తను మాత్రం పెద్దగా సంగీతం పెట్టచ్చు కానీ, నేను వాక్యుం క్లీనర్, గ్రైండర్ ఆన్ చేస్తే చాలు నేరం అన్నట్టు నామీద విరుచుకు పడుతుంది. ఏమన్నా అంటే "నేను వినేది మ్యూజిక్....నువ్వు చేసేది మోతా" అంటూ వాదిస్తుంది. అక్కడికేదో ఇదొక్కతే చదువుతున్నట్టు బిల్డప్ ఇస్తుంది. మనం అందరం చదువుకోలా?

ఆ మాట కొస్తే యుకేజీ నుంచి యూనివర్సిటీ వరకు నా చదువంతా చప్పుళ్ళతోనే పూర్తయింది! ఇంట్లో చదువుకుంటే తాతయ్య పూజలు, అమ్మ హడావిడీ, వరండాలో చదువుకుంటే వీధిలో వెళ్ళే వాహనాల గొడవ. అమ్మేవాళ్ళ కేకలు! పైన డాబా మీద చదువుకుంటే మైకులో ఉపన్యాసాలు, పాటలు, భజన్లు, ఇలా ఏదో ఒకటి. అయినా నాకు ఎప్పుడూ ఫస్ట్ మార్కులే వచ్చేవి!

"నేను యూనివర్సిటీ ఫస్ట్" అంటే వెంటనే "అందుకేనా ఏ జాబ్ చెయ్యకుండా వూరికినే ఇంట్లో వుంటున్నావు?" అంటూ నన్ను వెక్కిరిస్తుంది! మళ్ళీ తనకు అవసరం అయినప్పుడు మాత్రం "మామ్ అయి నీడ్ యువర్ హెల్ప్"అంటూ నా వెంట పడుతుంది! మొగవాళ్ళు తమ ప్రొఫెషన్ లో పైకి రావాలనీ, పిల్లలు ఆరోగ్యంగా, హాయిగా పెరగాలనీ ఇంటి బాధ్యతలు నెత్తిమీద వేసుకుని గృహిణిగా వుండిపోవడానికి నా లాంటి ఆడవాళ్ళు సిద్ధపడితే, అందరికీ మేము పనికిరాని దద్దమ్మల్లా కనిపిస్తుంటాం. అహర్నిశలు మీ గురించే ఆలోచిస్తూ అందరికీ అన్నీ అమర్చి పెడుతున్నా ఎప్పుడైనా కాస్త తేడా వస్తే చాలు వెంటనే "ఇంట్లోనే కదా వుంటావు ఆ మాత్రం చెయ్యలేవా అనీ....యు ఆర్ జస్ట్ ఎ హౌస్ వైఫ్ అనీ....యు డోంట్ వర్క్....యూ ఆర్ హోం ఆల్ ద టైం అనీ " తేలిగ్గా అనేస్తారు. ఇంట్లో వుండే ఆడవాళ్లంటే అందరికీ చిన్న చూపే. ఇండియాలో కూడా ఉద్యోగం చెయ్యని ఆడవాళ్ళకు విలువ లేకుండా పోతోంది. ఈ మధ్యన ఇండియా వెళ్ళినప్పుడు ఇద్దరు చిన్న పిల్లలున్న మా కజిన్ నాతో "పని పాటా లేకుండా ఇంట్లో కూర్చునే బదులు ఉద్యోగం చెయ్యమని చెబుతున్నా మా ఆవిడ కు" అంటూ అక్కడికేదో అంతా తనే ఉద్ధరిస్తున్నట్టు మాట్లాడాడు! ఆశలు, ఆడంబరాలు ఎక్కువై అందరూ గుడ్డిగా పరుగులు పెడు




# Bayshore Ophthalmology, LLC

## SUREKHA COLLUR, MD, FRCS

Board Certified Ophthalmologist
Fellowship Trained in Glaucoma

**CATARACT • GLAUCOMA**
**EYELIDS • PRK**
**MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**



Dr. Prapti Shah, OD
OD 270A00649200
OM 270M00115300



Dr. Surekha Collur

NJ Top Docs

**Visit Our Onsite Optical Shop**

CARE CREDIT
Evening Hours and Saturdays

Follow us On Facebook

YOU CAN MAKE APPOINTMENTS VIA OUR WEBSITE
www.bayshoreophthalmology.com

**719 North Beers Street • Holmdel**
**(732) 264-6464**

# THE BEST OF BHIMAS' FLAVORS NOW IN EVERY HOME.




**Bring home the traditional flavour of Bhimas**
Bhimas' has never failed to tickle the palate of its patrons with its distinct sambar, rasam, idli chilli and dhal powders. Legend has it that a trip to the temple town of Tirupati isn't complete until a meal at Bhimas Hotel is done with. Let these legendary flavours be a part of your home menu. Bhimas and none other.

THIRUPATHI BHIMAS

Tirupathi Bhimas Spice & Foods Pvt. Ltd, India
For Trade Inquiries, please contact:
East Coast: Sourish International Foods LLC (An ASTA Member)
Contact: Geethanjali Devi | Tel: 201.820.4198
E-mail: githa_d@yahoo.com

తున్నారనుకుంటే, దీనికి తోడు మీడియా కూడా జనాల్ని పక్క దోవలు పట్టిస్తున్నారు. అసలు గృహిణుల విలువ మీరే కాదు తోటి ఆడవాళ్లే గుర్తించటం లేదు. ఆడవాళ్లయి వుండికూడా ఈ యాంక ర్లు వేసే ప్రశ్నలు వింటుంటే నాకు వొంటిమీద కారం రాచుకున్నట్టు వుంటుంది. మొగుడు, పిల్లలు వున్న ఆవిడను పట్టుకుని మీరు ఏం చేస్తుంటారూ? అని అడుగుతుంది. ఆవిడ "నేను హౌస్ వైఫ్" అంటుంది. వెంటనే ఈ యాంకరు "ఓ అయితే మీకు బోలెడంత ఖాళీ టైం వుంటుంది. మరి రోజు మీకు కాలక్షేపం ఎలా అవు తుంది?" అని మరో చచ్చు ప్రశ్న వేస్తుంది. ఆ మేకప్పులు ... మైకులు వదిలేసి ఓ నాలుగు రోజులు ఇల్లు నడిపి చూడమను తెలుస్తుంది ఎంత ఖాళీ టైం వుంటుందో!!

ఎవరైనా ఉద్యోగం చేసే ఆవిడ ఓ వంటకం చూపిస్తే వెంటనే "ఉద్యోగం చేసే మీకు వంట చెయ్యడానికి టైం ఎక్కడ వుంటుందీ?" అని గొప్పగా ప్రశ్నిస్తారు. ఏం ఉద్యోగం చేసే ఆడవాళ్ళు ఇంటికి వచ్చాక పనులు చేసుకోకుండా ఉద్యోగాన్ని తింటూ బతికేస్తారా? వెధవ ప్రశ్న కాకపోతేను. ఆ వంటల ప్రోగ్రాం లోనే వెరైటీ కోసం కాబోలు అప్పుడప్పుడూ స్టూడెంట్స్-ని పెడుతూ వుంటారు. ఒ య్యారాలు ఒలకపోస్తూ ఈ యాంకరు ఎప్పటిలాగే "నువ్వు ఏం చేస్తుంటావు?" అని అడుగుతుంది. ఆ పిల్లకాకి ఏ ఇంటరో, బీకాం అనో అంటుంది. యాంకరు వెంటనే ఎక్కడ లేని ఆశ్చర్యం నటిస్తూ "స్టూడెంట్ వై వుండి వంట చెయ్యడానికి నీకు టైం ఎక్కడ వుం టుందీ? అయినా ఇంత చిన్న వయసులోనే వంట చెయ్యాలన్న ఆలోచన నీకెలా వచ్చిందీ?" అంటూ ఆ పిల్లను ఆకాశానికి ఎత్తేస్తుంది! చదువుకునే వాళ్ళు సినిమాలకు, షికార్లకు వెళ్ళచ్చు కానీ వంటింట్లోకి వెళ్ళి వంట చెయ్యకూడదా? పిల్లలకు చదువుతో పాటు వంట చెయ్యగలగటం, ఇల్లు చక్కదిద్దుకోవటం కూడా ముఖ్యం కాదా?! ఏదో నాగరికంగా, తెలివిగా మాట్లాడుతున్నాం అని అనుకుంటున్నారే కానీ ముందు తరాల వారికి ఎటువంటి సందేశం ఇస్తున్నాం అని గమనించటం లేదు. ఈ సంఘంలో ఎవరి స్థానం వారిది. ఎవరి విలువ వారిది. అవకాశాలు, టెక్నాలజీ పెరిగాయని జీతం ఇచ్చే ఉద్యోగాలకే విలువ ఇస్తూ, జీవితపు విలువలనే మర్చిపోతున్నాం. "ఇంటికి దీపం ఇల్లాలే" అని వూరికే అనలేదు. ఆ దీపం వలెనే మన మొహాలు, జీవితాలు కళకళ లాడేది!

ఉద్యోగం చెయ్యడానికి కావాల్సిన చదువు చేతిలో వున్నా, ఆ చదువుతో ముందు తన కుటుంబాన్ని తీర్చి దిద్దుకోవాలన్న ఆశయంతో గృహిణులు గా వుంటున్న ఆడవారిని మెచ్చుకుని అందరూ గౌరవించాలి. ఆ మెచ్చుకోలు ముందుగా



తన వాళ్ళ దగ్గర నుంచే రావాలంటాను. లేకపోతే నా లాంటి వాళ్ళు కూడా రేపటినుంచి జీతం ఇచ్చే జాబుల్లో జాయిన్ అయిపోతారు మరి!!ఏమిటీ ఆ పని మాత్రం చెయ్యకు అంటారా? వంకాయకూర...వడలు వూరికినే వుత్తిత్తినే అడిగారా!!!

## గొర్తి సాయి బ్రహ్మానందం కథలు

డాక్టర్ తన్నీరు కళ్యాణ్ కుమార్

వస్తువు, కథనం సమపాళ్లలో రంగరించి కథలు వ్రాస్తున్న అతి కొద్దిమంది అమెరికాంధ్ర కథా రచయితలలో గొర్తి సాయి బ్రహ్మానందం ఒకరు. చక్కని కథాంశాలను ఎన్నుకొని మనస్సును కదిలించే కథలు వ్రాయడంలో బ్రహ్మానందం దిట్ట. కథలను వ్రాయడం ఒక సామాజిక బాధ్యతగా భావించే అతి కొద్ది మంది రచయితలలో బ్రహ్మానందం ఒకరు.

గొర్తి సాయి బ్రహ్మానందం కథా సంకలనం సరిహద్దు. ఈ సంకలనంలోని కొన్ని కథలు అమెరికా నేపథ్యంతో వ్రాయబడగా, మరికొన్ని భారతీయ నేపథ్యంతో వ్రాయబడినవి. బ్రహ్మానందానికి ఉన్న పరిశీలన దృష్టి, సామాజిక దృక్పథం ఈ కథా సంకలనం లోని ప్రతి కథలోను దర్శనమిస్తాయి. ఈ సంకలనంలో కాదేది కథకు అనర్హం అని చాటి చెప్పిన కథ 'సైన్యం'. మంచం, గడియారం, కేలండర్, టేబుల్ ల్యాంపు ప్రధాన పాత్రలుగా ఈ కథ ముందుకు సాగుతుంది. ఆ కథా సంకలనానికే మూలస్తంభం లాంటి కథ 'సరిహద్దు'. ప్రియురాలిని వెతుక్కుంటూ రహస్యంగా అమెరికాలోకి ప్రవేశించిన ఒక మెక్సికన్ ప్రేమికుని వ్యథా జీవితానికి దర్పణం ఈ కథ. ఈ కథంతా ఒక లేఖ రూపంలో ముందుకు సాగుతుంది. ఏజెంట్ల సాయంతో అమెరికా ప్రభుత్వం కన్నుగప్పి దేశంలోకి ప్రవేశించిన వ్యక్తులు అక్కడ గడిపే భయానిక జీవితానికి గూర్చి, ఈ సంగతి తెలిసి కూడా అమెరికా ప్రభుత్వం నిర్లప్తంగా ఉండటానికి గల కారణాలను గూర్చి కూడా ఈ కథలో రచయిత చక్కగా విశ్లేషించారు. ఆర్థికమాంద్యం పరిస్థితుల్లో అమెరికాలోని భారతీయులు పడిన పాట్లను, వారి మానసిక ఒత్తిడిని ఈ కథలో రచయిత చక్కగా వివరించే ప్రయత్నం చేశారు.

భార్యాభర్తలు ఒకరినొకరు అర్థం చేసుకొని, సర్దుబాటుతో ముందుకు సాగితేనే ఆ కుటుంబం చక్కగా ఉంటుందనే సందేశాన్నిస్తుంది 'సర్దుబాటు' అనే కథ. భార్యాభర్తల మధ్య సర్దుబాటు లేక వారిద్దరూ విడిపోతే, వారి పిల్లలు ఏవిధంగా అన్యాయమైపోతారో ఈ కథలో రచయిత చక్కగా వివరించే ప్రయత్నం చేశారు. స్త్రీ స్వాతంత్ర్యం, ఆర్థిక స్వేచ్ఛ అనే అతి భావజాలంతో సంసారా



లు నాశనం చేసుకొనే మహిళలు కూడా ఈ సమాజంలో ఉన్నారని ఈ కథ తెలియజేస్తుంది. తోడు కోసం తన మిత్రుడు మళ్ళీ వివాహం చేసుకుంటే ఆ పనిని హృదయ పూర్వకంగా స్వాగతించిన ఒక వ్యక్తి, అదే పని తన తండ్రి చేస్తే ఏ విధంగా సహించలేకపోయాడో 'ఒంటరి విహంగం' అనే కథ తెలియజేస్తుంది. పిల్లలను చక్కగా పెంచి పెద్ద చేసాం కాబట్టి వాళ్ళు తిరిగి మళ్ళీ తమను చూడాలని తల్లిదండ్రులు ఆశించడం వ్యాపారమౌతుందే తప్ప, అది ప్రేమ కాదని చక్కని సందేశాన్నిస్తుంది 'వానప్రస్థం' అనే కథ. భార్య ఉద్యోగం చేయడం ఏమాత్రం ఇష్టంలేని భర్తకు కనువిప్పు కలిగించడానికి ఆ ఇంటి ఇల్లాలు ఎలాంటి నిర్ణయం తీసుకుందో 'అతను' అనే కథ తెలియజేస్తుంది. భారతీయ భర్తల సంకుచిత ఆలోచనా దృక్పథానికి ఈ కథ అద్దం పడుతుంది.

పిల్లల పెంపకంలో అమెరికాలోని డేకేర్ సెంటర్లు పోషిస్తున్న పాత్రను గూర్చి 'అంటే ఏమిటి?' అనే కథ తెలియజేస్తుంది. అమెరికాలోని తల్లిదండ్రులు డేకేర్ సెంటర్లును ఆశ్రయిస్తున్న తీరును గూర్చి – ఆ సెంటర్ల పనితీరును గూర్చి - ఆ సెంటర్లు వసూలు చేసే ఫీజులనుగూర్చి- డేకేర్ సెంటర్ల ముసుగులో కొందరు చేస్తున్న అఘాయిత్యాలను గూర్చి ఈ కథ చక్కగా వివరిస్తుంది. పెద్దలు చేసే విశృంఖల చేష్టలు పసి హృదయాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయో ఈ కథలో బ్రహ్మానందం చక్కగా వివరించారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న మిత్రునికి చక్కని జీవితాన్ని ప్రసాదించానని సంతృప్తి పడిన ఓ డాక్టర్, ఆ తరువాత మిత్రునికి అంతర్జాతీయ ఖ్యాతి రాకపోవడానికి తానే కారకుడైనానని తెలుసుకొని ఎంతగా కృంగిపోయాడో 'జీవనది' అనే కథ తెలియజేస్తుంది. ప్రస్తుతం సినీ పరిశ్రమలో జరుగుతున్న సాహితీ చౌర్యాన్ని గూర్చి ఈ కథ చక్కగా వివరించింది. ప్రఖ్యాత సినీ రచయితలకు పేరు ప్రతిష్ఠలు రావడానికి ప్రధాన కారణం ఘోస్ట్ రచయితలేనని, కానీ వీరు ఎలాంటి గౌరవాన్ని నోచుకుంటూ బ్రతుకీడ్చుతున్న తీరును పాఠకుల ముందుంచిన కథ యిది. ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ తమ రచనలను ఇతరులకు అమ్ముకుంటున్న సరస్వతీ పుత్రుల విషాద జీవితానికి దర్పణం ఈ కథ.

ఉద్యోగనిమిత్తమై భర్త పరదేశంలో ఉంటే, తాము మాత్రం స్వదేశంలోనే ఉంటూ అత్తమామల సేవలో పునీతమవుతున్న ఊర్మిళమ్మలు కూడా ఈ తెలుగు నేలపై ఉన్నారని 'ఊర్మిళ రేఖ' అనే కథ తెలియజేస్తుంది. వాల్మీకి రామాయణంలో తక్కువగా ప్రస్తావించబడిన ఊర్మిళ పాత్ర మనస్తత్వాన్ని ఈ కథలో రచయిత చక్కగా ఆవిష్కరించే ప్రయత్నం చేసి సఫలీకృతమయ్యారు. ఈ కథలో నిర్మల తన భర్త ఆదేశాన్ని అనుసరించి అతను ఉద్యోగం చేసే పరాయి దేశానికి వెళ్ళకుండా, స్వదేశంలోనే అత్తమామల బాగోగులు చూసుకుంటూ భర్తకు దూరంగా జీవించడం ఈ కథలోని ప్రధాన ఇతివృత్తం. ఈ కథలో సందర్భానుసారంగా నిర్మల మామగారి చేత రచయిత ఊర్మిళ కథను చెప్పించి, నిర్మల – ఊర్మిళలకు చక్కని పోలిక ప్రతిపాదించారు. వాల్మీకి రామాయణంలో లేని ఊర్మిళ– లక్ష్మణుల సంభాషణను ఈ కథలో రచయిత రమ్యంగా ఊహించి చిత్రించిన తీరు బాగుంది. ఈ సంభాషణల ద్వారా త్యాగంలోనూ, పతిభక్తిలోనూ ఊర్మిళ – సీతాదేవికి ఏమాత్రం తీసిపోదని రచయిత నిరూపించారు.

ఆడవాళ్ళను చులకనచేసి మాట్లాడుతూ, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించే నాటక కథానాయకునికి, ఆ నాటకంలోని కథానాయికి బుద్ధి చెప్పిన తీరును 'నేను అహల్యను కాను' అనే కథ తెలియజేస్తుంది. నాటకాలలో నటించడానికి స్త్రీలు ఎక్కువగా మక్కువ చూపకపోవడానికి గల కారణాలను ఈ కథ చక్కగా విశ్లేషించింది. నాటకరంగ కళాకారులు టి.వీ. సీరియల్స్ కు తరలిపోతున్న తీరును కూడా ఈ కథ చక్కగా వివరించింది.

కొందరు తెలుగు సినీ హీరోల–నటీనటుల అసలు స్వరూపాన్ని ధైర్యంగా బహిర్గతం చేసిన అతి కొద్దిమంది తెలుగు కథా రచయితలలో సాయి బ్రహ్మానందం ఒకరు. అమెరికాలో తెలుగు సంఘాలు నిర్వహించే వేడుకలకు అతిథులుగా హాజరయ్యే తెలుగు సినిమా నటీనటులు అక్కడికి వచ్చి ప్రవర్తించే తీరును 'అతిథి వ్యయోభవ' అనే కథ తెలియజేస్తుంది. అమెరికాకు వచ్చే కొందరు తెలుగు సినీ నటీనటులు అక్కడ వారికి ఆతిథ్యమిచ్చే తెలుగు కుటుంబాల వారిని ఎంతగా ఇబ్బంది పెడతారో ఈ కథ తెలుపుతుంది. తాగుడు, షాపింగ్ తదితర కార్యక్రమాలతో వారికి ఆతిథ్యమిచ్చే వ్యక్తుల ఇళ్ళను – సొమ్మును ఎలా గుల్లచేస్తారో ఈ కథ చదివితో అర్థమవుతుంది. అట్లే అమెరికాలో వీరికి ఆతిథ్యమిచ్చిన వ్యక్తులు ఇండియాకు వచ్చినప్పుడు వారని కలవాలని

# Plot for Sale in Sainikpuri – Hyderabad (Telangana)



1000 plus sq yds plot for sale in Sainikpuri, Army officers society, Secunderabad. Well maintained, green surroundings, calm and serene atmosphere. Society does not allow flats to be constructed. East facing, perfect vaastu plot. Expecting Rs 32000 per sq yard. Looking for a hassle free transaction with NRIs who can pay in bank cheque in Indian Rupees.

Plot has 25 year old house which can be renovated or demolished for new construction. Army society manages water supply. Basic electrical and plumbing maintenance provided by society along with security guard for lane. Society club has gym, swimming pool. Parks, green and clean areas available for walkers, joggers. All independent houses owned by Defence personnel as well as respected civilians.

Area close to Neredmet, Trimulgherry, two golf courses. Self contained locality with all shopping, medical and entertainment facilities available in adjacent fully developed AS Rao nagar.

Interested buyers can email us at sainikpuriplot@gmail.com.

ప్రయత్నిస్తే, వారెవరో తెలియనట్లు ఈ నటీనటులు ప్రవర్తించే తీరును ఈ కథలో రచయిత ఎండగట్టారు.

చిన్ననాటి నుండి ఒక హీరోని ప్రాణం కంటే మిన్నగా అభిమానించే ఒక వీరాభిమాని, ఆ హీరో యొక్క అసలు స్వభావాన్ని దగ్గరగా చూసి అవాక్కయినా తీరును 'వీరాభిమాని' అనే కథ తెలియజేస్తుంది. అమెరికాలో తెలుగు సంఘాల వారి ఆహ్వానాన్ని అంగీకరించి అక్కడకు విచ్చేసే కొందరు తెలుగు సినిమా అగ్ర హీరోలు, ఆ వేడుకలను కష్టపడి నిర్వహించే కార్యనిర్వాహకులను ఎంతగా ఇబ్బందిపెడతారో ఈ కథను చదివితే అర్థమవుతుంది. ఆ వేడుకలకు విచ్చేసినందుకు వారు తెలుగు సంఘాల వారిని ముక్కు పిండి పారితోషకం వసూలు చేయడం—ఆ డబ్బు తమ చేతికి అందకపోతే వేదికపైకి రామని బెదిరించడం—స్వదేశంలో తమ సేవా సంస్థలకు విరాళాలను ఇమ్మని అమెరికాలోని తెలుగు వారిని ప్రాధేయపడటం, తదితర పనికిమాలిన చేష్టలను గూర్చి తెల్పి ఈ కథ అభిమానుల కళ్ళు తెరిపిస్తుంది.

అవినీతి – స్వార్థం – లంచగొండితనంతో నిండిపోయిన ఈ ప్రపంచంలో మానవత్వం ఇంకా పూర్తిగా నశించిపోలేదని, మానవత్వం మూర్తీభవించిన మహానుభావులు నూటికో కోటికో ఎక్కడో ఒకరు ఇంకా ఉన్నారనే నమ్మకాన్ని కలిగిస్తుంది 'నూటికొక్కడు' అనే కథ. "సొంత లాభం కొంత మానుకొని పొరుగు వానికి తోడుపడవోయ్" అని గురజాడ అన్న మాటలను గుర్తుకుతెస్తుంది 'విలువలు' అనే కథ. దురదృష్టశాత్తు అమెరికాలో మరణించిన వ్యక్తులను, స్వదేశానికి పంపడం ఎంత ఖర్చుతో కూడుకొని వున్న పనో ఈ కథ చదివితే అర్థమవుతుంది. వ్యక్తులను అంచనా వేయడం అంత సులువైన పని కాదని ఈ కథ మనకు తెలుపుతుంది. తరిగిపోని సంపదలు ఉన్నప్పటికీ తన రెక్కల కష్టంతోనే ధనాన్ని సంపాదించి, ఆ సొమ్మును పొరుగు వారికి సాయమందించే ఒక మహోన్నత వ్యక్తి యొక్క సహృదయాన్ని ఈ కథ చక్కగా ఆవిష్కరించింది. ఎన్నో వేల మైళ్ళు దాటి, దేశం కాని దేశం వచ్చినా భారతీయులకు కుల జాడ్యం పోలేదని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి సాయపడటానికి కూడా ఆ వ్యక్తి యొక్క కులాన్ని బట్టి స్పందించే అమెరికాలోని కొన్ని సంకుచిత తెలుగు సంఘాల తీరును ఈ కథలో రచయిత నిర్మోహమాటంగా విమర్శించారు. కన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే కర్కశ కొడుకుల తీరును 'మారని మనసు' అనే కథ ఆవిష్కరిస్తుంది. కుక్క తోక వంకర అన్నట్లుగా కొంతమంది వ్యక్తుల వ్యక్తిత్వాలలో మార్పు రావడమనేది అసంభవమని ఈ కథ తెలియజేస్తుంది. వృద్ధాప్యం లో తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకుల రాక్షస మనస్తత్వానికి ప్రతిరూపం ఈ కథ. అహం, మితిమీరిన ఆత్మాభిమానం వ్యక్తుల మధ్య నున్న ఆత్మీయ సంబంధాలను ఏవిధంగా బలహీనపరుస్తుందో 'అహం' అనే కథ తెలియజేస్తుంది. డబ్బు అనేది చాలా చెడ్డదని, అది ఎంతటి ఆత్మీయుల మధ్యనైనా చిచ్చు రగుల్చుతుందని ఈ కథ చక్కని సందేశాన్నిస్తుంది. చేసిన సాయాన్ని మర్చిపోకూడదని కూడా ఈ కథ సందేశాన్నిస్తుంది. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల ఈ సమాజం చూపుతున్న వివక్షతను 'ప్రశ్న' అనే కథ వెల్లడిస్తుంది. వివాహానికి ముందు యువతీయువకులు ఎయిడ్స్ పరీక్ష చేయించుకోవాలనే నియమంపై భారతీయ సమాజం ఏవిధంగా ప్రతిస్పందిస్తుందో ఈ కథ తెలియజేస్తుంది.

అనిర్వచనీయమైన ఆనందానికి అసలైన అర్థం చెప్పిన కథ 'గాలిపటం'. కొన్ని సందర్భాలలో వ్యక్తులు చేసే చిన్న చిన్న సహాయాలు ఎదుటి వ్యక్తులకు ఎంతటి ఆనందాన్ని కలిగిస్తాయో ఈ కథ వివరిస్తుంది. కడుపు నిండిన వ్యక్తికి చేసే సాయం కన్నా కడుపుమండే వ్యక్తికి చేసే సాయం విలువైనదనే సందేశాన్ని అందించే చక్కని కథ యిది. విదేశీ సంస్కృతి, పరభాషా ప్రభావం, తదితర వలయాల మధ్య చిక్కుకున్న తెలుగుజాతి ఉగాది పండుగను జరుపుకుంటున్న తీరును హాస్యంగా చెప్పిన కథ 'ఉగాది శుభాకాంక్షలు'. తెలుగు భాషా సంస్కృతులకు తామే ప్రతినిధులమన్నట్లుగా ఫోజుగొట్టే పరభాషా కథా నాయికల తీరును ఈ కథలో రచయిత నిశితంగా విమర్శించారు.

కొన్ని తెలుగు సంఘాలు నిర్వహించే కథల – నవలల పోటీలను విమర్శిస్తూ రాయబడిన కథ 'బహుమతులు'. కొన్ని తెలుగు సంఘాలు నిర్వహించే కథల పోటీలలో ప్రతిభకు ఏమాత్రం ప్రాధాన్యత దక్కడంలేదనే నిరసనను ఈ కథ వ్యక్తం చేస్తుంది. కథలను గూర్చి ఏమాత్రం పరిజ్ఞానం లేని వారు ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తూ, కుల – ప్రాంత – బంధు పక్షపాతాలకు తలఒగ్గి విజేతలను నిర్ణయిస్తున్నారని ఈ కథ తన నిరసన

గళాన్ని వినిపిస్తుంది. పాలగుమ్మి, చాసో, రావిశాస్త్రి వంటి ప్రముఖుల కథలను సైతం పేరు మార్చి ఈ పోటీలకు పంపితే, అవి కూడా బహుమతులకు నోచుకోవని ఈ కథలో రచయిత విమర్శించారు.

భార్యభర్తల సంసారంలో స్వేచ్ఛ కంటే త్యాగం ఉన్నతమైనదనే గొప్ప సంసారిక సూత్రాన్ని వివరించే ప్రయత్నాన్ని 'స్వేచ్ఛ' అనే కథ చేస్తుంది. ఈ కథ వంగూరిఫౌండేషన్ వారి అమెరికా తెలుగు కథానిక 8వ సంకలనంలో ప్రచురించబడింది. భార్యాభర్తల మధ్య తలత్తే చిన్న చిన్న సమస్యలకు విడాకులు పరిష్కారం కాదని ఈ కథ తెలియజేస్తుంది. ఈ కథంతా లేఖ ద్వారానే ముందుకు సాగుతుంది. తరాలమధ్య సంఘర్షణను చిత్రించిన సాయి బ్రహ్మానందం మరో కథ 'వలసజీవితం'. ఇది 20వ శతాబ్దంలో అమెరికా తెలుగు కథానిక మరియు అమెరికా తెలుగు సాహితీ వేత్తల పరిచయ గ్రంథంలో ప్రచురించబడింది. అమెరికన్ సంస్కృతిలో పుట్టి పెరిగిన పిల్లలకు, భారతీయ సాంస్కృతిక విలువలు అలవడాలని అనుకోవడం అవివేకమే అవుతుందని ఈ కథ సందేశాన్నిస్తుంది. అమెరికా డాలర్లు, సుఖాలు కావాలి గానీ, అమెరికా పద్ధతులు, అలవాట్లు వద్దనుకోవడం అమాయకత్వమే అవుతుందని ఈ కథ హితబోధ చేస్తుంది.

ప్రవాస భారతీయ జీవితాన్ని గూర్చి, అక్కడి వారి సంపేదనలను గూర్చి అందరినీ మెప్పించేలా కథ రాయడమనేది చాలా కష్టంతో కూడిన సృజనాత్మక ప్రక్రియ. అందులోనూ ఒక సంస్కృతిలో పుట్టి పెరిగి మరో సంస్కృతిలో జీవిస్తూ కథలు సృజియించడం మరీ కష్టంతో కూడుకున్న ప్రక్రియ. అటు భారతీయ నేపథ్యంతోనూ – ఇటు అమెరికా నేపథ్యంతోనూ కథలను సృజియిస్తూ రచనా ప్రయాణం చేస్తున్న గొర్తి సాయి బ్రహ్మానందం అభినందనీయులు.

లేఖల రూపంలో కథను నడిపించడంలో సాయి బ్రహ్మానందం దిట్ట. చక్కని నుడికారంతో కూడిన ఈయన కథా శైలి పాఠకులను మరింత చదివించేలా చేస్తుంది.




**Mandaps by Dhoom**

**Contact**

*By Appointments Only*
**Office/Showroom Location:**
56 Ethel Rd. W., Suite #17
Piscataway, NJ 08854

*Ask for*
*Raj or Renuka*
*Phone: (732) 887-3231*
*Email: dhoom4all@gmail.com*

# గాలిబ్ గీతాలు - దాశరథి

బొమ్మలు: బాపు





తాకేము చేతిలోని కత్తులు
ఆరోగ్యం ప్రసాదించవచ్చును సఖీ!
నీ కళ్ళలోని కత్తులు
సుఖమిచ్చినా తాపంతాచ్చును

రాను రాను రానంటూ బిత్తరి
రాస్తున్నది ప్రేమలేఖ తాత్తరి!
అయిదు వేళ్ళతో పట్టుకొంటుంది కలం
అయిదు ప్రాణాలూ తీస్తుంది సత్వరం





నా మరణం జవాబు అయితే
నా మనుగడ సరాగమైతే
నీ కంటికి విందును చేస్తా
నీ యింటికి అతిథిని అవుతా

నల్లని నిద్దుర నా మీద పడినప్పుడు
నాకు నీ వెవ్వరో తెలియదన్నావా?
తెల్లని తొలుపు చెవి కాలినప్పుడు
తెలుసులే తెలుసులే నీ సంగతన్నను





వెలది నయనాల వెలుగే
వేనవేల జాబిల్లికూనలు
దరి చేరలేని నా దీన నేత్రాలు
కురియసాగెను కన్నీటి వానలు

ఇలలో నువ్వు గాలించేది
ఇంట్లోనే వుంటుంది
కలలో నువ్వు ఆశించేది
కన్నుపడితే వస్తుంది

శ్రీ ఎం.బి.ఎస్. ప్రసాద్ గారికి కృతజ్ఞతలు


... YOUR JEWELER FOR EXQUISITE DESIGNS ...
... HALLMARK JEWELLERY ...
... BEST IN QUALITY AND PRICES ...
... EXCELLENT CUSTOMER SERVICE ...
... WE BUY AND EXCHANGE OLD GOLD ...
... WE BUY AND SELL 24K GOLD AND SILVER BARS / COINS ...
Swarna Jewels
Quality, our Tradition
2101 STREET ROAD BENSALEM PA 19020
WWW.SWARNAJEWELS.NET
PH: (215)-633-0708
TIMINGS:
11:30 AM – 7:30 PM
TUESDAY CLOSED
For more details, contact store.

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Vamsi Koppuravuri**
**1 Newburgh Drive, Edison, NJ - 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

****************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time